7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక :288 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ గురువారం 6 జూన్ 2024 పేజీల : 12 వెల : 2/-


## ప్రధాని రేసులో సారు.. ఖాతా తెరవని కారు..




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** : లోక్ సభ ఎన్నికల ఫలితాలు దేశవ్యాప్తంగా ఏ పార్టీని ఎంత ప్రభావితం చేశాయో తెలియదు కానీ.. తెలుగు రాష్ట్రాల్లో రెండు పార్టీలను చాలా గట్టి దెబ్బకొట్టాయి. అవే బీఆర్ఎస్, వైసీపీ. తెలంగాణలో ఆరేడు నెలల కిందటి దాకా అధికారంలో తిరుగులేదని భావించిన బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి జారిపోయింది.. ఏపీలో వై నాట్ 17తిరుగులేదని భావించిన బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి జారిపోయింది.. ఏపీలో వై నాట్ 175 అంటూ వెళ్లిన వైసీపీ 11 సీట్లకే పరిమితం అయిపోయింది. ఇప్పుడు ఈ రెండు పార్టీలు తిరిగి లేవాలంటే చాలా గట్టి ప్రయత్నాలే జరగాలి. బీఆర్ఎస్

మిగతా 2లో

## కూటమి ఎఫెక్ట్.. సెలవుపై సీఐడీ బాస్




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : అందరూ ఊహించిన పరిణామాలే ఏపీలోనూ చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ నేతృత్వంలోని కూటమి కనుక అధికారంలోకి వస్తే.. పలువురు ఉన్నతాధికారులు తప్పకుండా.. సెలవు పెట్టడమో.. లేక వేరే ప్రాంతాలకు బదిలీ చేయించుకోవడమో చేస్తారని.. ముందు నుంచి అటు మీడియా.. ఇటు విశ్లేషకులు చెప్పినట్టుగానే.. ఏపీలో పరిణామాలు మారుతున్నాయి. ముఖ్యంగా టీడీపీ నాయకులను వైసీపీ ప్రభుత్వంలో టార్గెట్ చేసిన పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంలో ముందున్నారు. తాజాగా ఏపీ సీఐడీ చీఫ్.. సంజయ్ కుమార్.. సెలవు పెట్టారు. దాదాపు ఆయన నెల రోజుల పాటు సెలవు పెట్టారు. విదేశాలకు వెళ్తున్నట్టు తెలిపారు. వచ్చే 3 వ తేదీ వరకు. ఆయన

మిగతా 2లో

## ఏపీలో కూటమి విజయానికి అదే కారణం



ఏపీలో ఎవరూ ఊహించని విధంగా టీడీపీ నేతృత్వంలోని కూటమి విజయం దక్కించుకుంది. కనీ వినీ ఎరుగని రీతిలో సీట్లు, ఓట్లు కూడా.. దక్కించుకుంది. టీడీపీ ఒంటరిగానే.. 135 సీట్లు దక్కించుకుంది. ఇక, బీజేపీ 10 చోట్ల పోటీ చేసి.. 8 స్థానాలు దక్కించుకుంది. ఇక, జనసేన 100 శాతం విజయం సొంతం చేసు కుంది. 21 స్థానాల్లో పోటీ చేసి 21 స్థానాలను కూడా.. సొంతం చేసుకుంది. ఇది ఒక అఖండమైన అపురూ పమైన విజయంగానే.. విశ్లేషకులు భావిస్తున్నారు. ఏపీలో చోటు చేసుకున్న ఈ పరిణామంపై.. సీపీఐ సీనియర్ నాయకుడు, కామ్రేడ్ నారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కూటమివిజయానికి ఐక్యతే కారణమని తేల్చి చెప్పారు. తాజాగా

మిగతా 2లో

## ఎన్డీయేలో కింగ్‌మేకర్‌గా చంద్రబాబు

### కేంద్రంలో కీలక మంత్రిత్వ శాఖల కోసం పట్టు..!






**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్** : కేంద్రంలో ఏర్పడబోయే ఎన్డీయే సర్కార్ లో తమకు 3 నుంచి 5 కేంద్ర మంత్రి పదవులు ఇవ్వాలని చంద్రబాబు కోరుతున్నట్లు తెలుస్తోంది. మరోసారి ఎన్డీయేలో కింగ్ మేకర్ కానున్నారు చంద్రబాబు నాయుడు. బంపర్ మెజార్టీతో గెలిచిన చంద్రబాబు ఎన్డీయేలో కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ఏపీలో 16 ఎంపీ సీట్లు గెలుచుకుంది టీడీపీ. దీంతో త్వరలో కేంద్రంలో ఏర్పడబోయే ఎన్డీయే సర్కార్ లో తమకు 3 నుంచి 5 కేంద్ర మంత్రి పదవులు ఇవ్వాలని చంద్రబాబు కోరుతున్నట్లు తెలుస్తోంది. కీలక మంత్రిత్వ శాఖలు ఇవ్వాలని కోరుతున్నట్లు టాక్. ఆంధ్రప్రదేశ్ లో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకున్న టీడీపీ కూటమి కేంద్రంలో కూడా చక్రం తిప్పబోతోంది. ఎన్డీయే కూటమిలో కీలక భూమిక పోషించడానికి చంద్రబాబు సమాయత్తం అవుతున్నారు. ప్రధాని మోదీ నివాసంలో జరిగే ఎన్డీయే సమావేశంలో చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ హాజరవుతారు. కేంద్రంలో ఈసారి కింగ్ మేకర్ గా వ్యవహరించే అవకాశం చంద్రబాబుకి ఉంది. ఏపీ నుంచి అత్యధిక ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న టీడీపీ కూటమి.. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడాలంటే కచ్చితంగా టీడీపీ ఎంపీల అవసరం ఉంది. చంద్రబాబుకున్న రాజకీయ అనుభవంతో కేంద్రంలో కీలకంగా వ్యవహరించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా రాష్ట్రపతి పదవికి ఎవరి పేరుని ప్రపోజ్ చేయాలి? కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన అవసరాలు ఏంటి? ఇవన్నీ తేల్చుకోవడానికి చంద్రబాబుకి మరొకసారి అవకాశం వచ్చింది. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే మోదీకి ఏపీ అవసరం చాలా ఉంది. టీడీపీకి దక్కిన అత్యధిక మెజార్టీ స్థానాల అవసరం కూడా మోదీ సర్కార్ కు ఉంది. రాష్ట్ర

మిగతా 2లో

## జగన్ ఎక్కడ కూర్చుంటారు?

### ఏపీ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష హోదాకు వైసీపీ దూరం ?




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్** : ఆసక్తికరంగా సాగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఏకపక్షంగా వచ్చాయి. కూటమి ఘన విజయం సాధించడంతో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకి సన్నాహాలు మొదలయ్యాయి. టీడీపీ శాసనసభా పక్షం సమావేశం (టీడీఎల్పీ) నిర్వహించి సభా నాయకుడిని ఎన్నుకుంటారు. ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాక తదనుగుణంగా ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది. దిల్లీలో ఎన్డీయే సమావేశంలో పాల్గొని, ముఖ్య నేతలను ప్రమాణస్వీకారోత్సవానికి ఆహ్వానించేందుకు చంద్రబాబు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయన జనసేన అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తో భేటీ అయ్యారు. ఫలితాలు వెలువడగానే మంగళవారం సాయంత్రమే జనసేన కార్యాలయానికి వెళ్లి పవన్, ఆయన కుటుంబ సభ్యుల్ని కలిశారు. ఆ సందర్భంగా కొత్త ప్రభుత్వ ఏర్పాటు విషయమై కొంత చర్చించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ రెండో వారంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరడం ఖాయంగా కనిపిస్తోంది. ఆ తర్వాత ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి. అయితే ఈసారి అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎవరన్నది ఆసక్తిగా మారింది. జగన్ ప్రధాన ప్రతిపక్ష నేత కాగలరా? అసలు ఈ హోదా దక్కడానికి ఉన్న నిబంధనలు ఏమిటి? కథనంలో

**1977 తరువాత...**

భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 168 నుంచి 221 వరకూ రాష్ట్రాల శాసనసభలు, మండళ్ల నిర్వహణ, విధుల గురించి ప్రస్తావించారు. ఏదైన చట్ట సభలో అధికార పార్టీ/ అధికారంలో ఉండే పార్టీల తర్వాత పెద్ద పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కుతుంది. నిజానికి 1977వరకూ ప్రధాన

మిగతా 2లో

## విశాఖ నుంచే మార్పు మొదలైంది !



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్** విశాఖ చుట్టూ వైసీపీ ఆలోచనలు తిరిగేవి. విశాఖ పాలనా రాజధాని అని వైసీపీ అధినాయకత్వం అంటే విశాఖలో చేయాల్సిన దందాలు చేసే వారు చేస్తూ పోయారు. కూల్ సిటీ కాస్తా దాంతో ఇబ్బంది పడిన సందర్భాలు ఎన్నో. ఇక తాను ఎంపీగా ఉన్నపుడు వైసీపీ నేత ఎంవీవీ సత్యనారాయణ విశాఖలోని అతి ముఖ్య కూడలి అయిన సిరిపురం జంక్షన్ లో ఏకంగా కీలక దారిని మూయించారు అని ఆరోపణలు ఉన్నాయి. దాంతో విశాఖలో ఏడాదిన్నరగా సమస్యాత్మకంగా ఈ కీలక జంక్షన్ డివైడర్ మారింది. జనాలు కూడా నానా అవస్థలు పడుతున్నారు. ఇక ఏపీలో చూస్తే వైసీపీ అధికారం నుంచి దిగిపోయింది. టీడీపీ కూటమి వచ్చింది. దాంతో కౌంటింగ్ అయిన మరుసటి రోజే ఈ లెక్క తేల్చే పనిలో టీడీపీ జనసేన పడ్డాయి. టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, జనసేన నేత పీతల మూర్తి యాదవ్ కలసి ఈ డివైడర్ ని తొలగించి ప్రజలకు ఉపశమనం కలిగించారు. పెద్ద ఎత్తున టీడీపీ జనసేన నేతలు కలసి ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. దాంతో జంక్షన్ డివైడర్ ను జేసీబీ సాయంతో అంతా తొలగించారు. ఇంకా టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రమాణం చేయలేదు కానీ ఒక ముఖ్య సమస్యకు పరిష్కారం చూపించారు అని నగర వాసులు అంటున్నారు. నిత్యం చాలా సమస్యగా ఉన్న జంక్షన్ డివైడర్ ను తొలగించడం పట్ల విశాఖ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. రోజంతా ఈ జంక్షన్ నుంచి వేలల్లో జనాలు ప్రయాణిస్తారు. ఇక్కడే కళాశాలలు పాఠశాలు ఉన్నాయి. అలాగే రైల్వే స్టేషన్ కి వెళ్ళాలన్నా ఆర్టీసీ జంక్షన్ కి వెళ్ళాలన్నా ఈ రూట్ కీలకంగా ఉంది. అలాంటి చోట ప్రజలను ఇబ్బంది పెడుతూ ఉన్న ఈ డివైడర్ ని తొలగించడంతో చుట్టుతూ తిరిగి వెళ్లాల్సిన బాధ తొలగిపోయిందని స్థానికులు పేర్కొన్నారు. కూటమి రాకతో విశాఖకు మంచి రోజులు వచ్చాయనడానికి ఇది తొలి సంకేతం అని అంటున్నారు.

## కాంగ్రెస్ రికార్డును బ్రేక్ చేసిన మోడీ!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు వేరు. అదేవిధంగా రికార్డులు కూడా అనేకం ఉన్నాయి. వీటిలో కొన్ని మంచి రికార్డులు.. మరికొన్ని చెత్త రికార్డులు కూడా ఉన్నాయి. మంచి రికార్డుల విషయానికి వస్తే.. ఈ దేశాన్ని అత్యధిక కాలం పాలించిన పార్టీగా కాంగ్రెస్‌కు అరుదైన రికార్డు ఉంది. అలానే.. వరుసగా మూడు సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే సొంతం. గరీబీహఠావో నినాదం ఇచ్చినా.. పేదలకు ఇళ్లు ఇచ్చినా కూడా.. కాంగ్రెస్ రికార్డు సృష్టించింది. అయితే.. కాంగ్రెస్ సాధించిన ఈ రికార్డుల్లో కొన్నింటిని బీజేపీ వచ్చిన తర్వాత.. బ్రేక్ చేస్తూ వచ్చింది. ఇ లాంటి వాటిలో ఇప్పుడు చర్చనీయాంశమైన.. కీలక విషయం.. తొలి ప్రధాని నెహ్రూ పేరుతో ఉన్న రికార్డు ను బీజేపీ బ్రేక్ చేస్తుండడమే. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత.. నెహ్రూ తొలి ప్రధానిగా పగ్గాలు చేపట్టారు. ఇక, ఆ తర్వాత నుంచి వరుసగా మూడు సార్లు ఆయన అధికారంలోనే ఉన్నారు. 1951-62

మిగతా 2లో

## జనం ఎందుకు ఓడించారంటే...?

### జగన్ ఘోర ఓటమికి, చంద్రబాబు ఘన విజయానికి ప్రధాన కారణాలివే

### మాజీ జేడీ లక్ష్మీనారాయణ సంచలన వ్యాఖ్యలు

### ఆంధ్రపద్రేశ్ చరిత్రలో ఇన్ని సీట్లు ఎవరికీ లేదు. 151 అన్నది ఒక్క హిస్టరీ

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్** : ఏపీలో జగన్ ఓటమికి కారణాలు ఏంటి? కూటమి ఘన విజయానికి రీజన్ ఏంటి? సంక్షేమ పథకాలతో ఓట్లు రాలవా? ప్రజలు కోరుకున్నది ఏంటి? పాలకులు ఇస్తున్నది ఏంటి? జాతీయ స్థాయి ఫలితాలు సూచిస్తున్న ట్రెండ్ ఏంటి? జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అనాలసిస్..

**వైసీపీ ఘోర పరాజయానికి మొదటి కారణం ప్రభుత్వ ఉద్యోగి..**

అధికారం అన్నది కర్ప్షన్ కు దారితీస్తుంది. అధికారం ఎక్కువైనా కర్ప్షన్ అన్నది ఇంకా ఎక్కువ అవుతుంది. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇన్ని సీట్లు ఎవరికీ లేదు. 151 అన్నది ఒక్క హిస్టరీ. ప్రభుత్వం ఎలా నడుస్తోంది అని చెప్పేవాడు ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగి. జగన్ ప్రచారం చేస్తున్న సమయంలో.. సీపీఎస్, ఓపీఎస్ అన్నది ఓల్డ్ పెన్షన్ స్కీమ్.. వారం రోజుల్లో దీన్ని సాల్వ్ చేస్తా అని అన్నారు. కానీ, ఐదేళ్ల పాలనలో ఎలాంటి పరిష్కారం చూపలేదు. ఆ తర్వాత ఎన్నికలకు పోయే సమయంలో అంగన్ వాడీలు,




ఆశావర్కర్ల మీద ఏ విధంగా ప్రభుత్వం వ్యవహరించింది అన్నది అందరూ చూశారు. వైసీపీ ఓటమికి ఇదొక ప్రధానమైన కారణం. ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో.. వాళ్లు ప్రభుత్వంపై తమకున్న అభిప్రాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

**రెండో కారణం.. విధ్వంసం, అహంకార ప్రవర్తన..!**

సీఎంగా అధికార పగ్గాలు తీసుకున్న వెంటనే.. ప్రజావేదికను కూల్చేశారు. అక్కడి నుంచి విధ్వంసం మొదలైంది. రిషికొండపై ఏ విధంగా నిర్మాణాలు చేశారో అందరికీ తెలుసు. ఇసుక, మైనింగ్, ప్రకృతికి ఏ విధమైన విధ్వంసం కలగజేశారో ప్రజలంతా చూశా

మిగతా 2లో

## ఎడిటర్ వాయిస్

# తేలని లెక్కలు

గగన్ వర్మ మరణించాడు. తనకిప్పుడిప్పుడే మరణం లేదని గగన్‌కు గట్టి నమ్మకం ఉండేది. తన నమ్మకాన్ని ఎంత గట్టిగా ప్రకటిస్తూ వచ్చాడంటే%నా బోటి పరిశీలకులు సైతం గగన్ చాలా కాలం బతికేలా ఉన్నాడన్న అభిప్రాయంతో ఉండేవాళ్ళు. కాని ఎంతటి వారికైనా మరణము తప్పదు కదా. అందుచేత గగన్ వర్మ ఉన్నట్టుండి పోయాడు. పరలోకం మీద గగన్ వర్మకు గట్టి విశ్వాసం ఉండేది. ఆ పరలోకానికే తానూ చేరి దైవం రక్షణలో ఉంటాననుకున్నాడు. ఆ విశ్వాసమే గగన్ ను పరలోకపు ప్రవేశ ద్వారం వద్దకు చేర్చింది. అక్కడ ఉన్న ద్వారపాలకుడు గగన్ వర్మను చూడగానే తలుపులు తెరిచాడు. చిరునవ్వుతో లోపలికి అడుగుపెట్టిన గగన్ నిర్ఘాంతపోయాడు. అది స్వర్గం కాదు. నరకం !

"ఏమిటీ అన్యాయం ? నేను స్వర్గానికి పోవలసినవాడిని. నన్ను ఇక్కడికి ఎందుకు కేటాయించారు ? నేను ఒప్పుకోను. అప్పీలు చేసుకుంటాను " అని ప్రకటించాడు. పరలోకంలో సత్వర న్యాయం అమలౌతుంది కదా. అక్కడ వాయిదాలు, బెయిళ్ళూ ఉండవు మరి. వెంటనే అప్పిలేట్ కోర్టు న్యాయమూర్తి ముందుకి గగన్ ను చేర్చారు.

"చెప్పండి గగన్ వర్మ గారూ ? మిమ్మల్ని నరకానికి ఎందుకు పంపకూడదో కారణాలు తెలపండి " అని న్యాయమూర్తి అడిగారు. అప్పుడు గగన్ " అయ్యా న్యాయమూర్తిగారూ ! నేను భూలోకంలో రాజ్యాన్ని పాలించిన కాలంలో నాకు తెలిసి అన్నీ పుణ్యకార్యాలే చేశాను. 40 లక్షల మందికి వితంతు పెన్షన్లు నెలనెలా వచ్చేలా చేశాను. 60 లక్షల మందికి వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు వచ్చేలా చేశాను. ఇంకా అనేక లక్షల మంది చిన్న వృత్తులవారికి, రైతులకు తోడ్పాటు అందించాను. తల్లి కడుపు స్కీం ద్వారా తమ బిడ్డల్ని చదివించుకునేందుకు తోడ్పాటు అందించాను. దాని వలన లాభం పొందినవారు కూడా లక్షల్లోనే ఉన్నారు. మరి వారందరి దీవెనలూ నాకే కదా ఉంటాయి? అందరి దీవెనలు పొందగలిగినప్పుడు నేను నరకానికి ఎందుకు పోవాలి? " అని గగన్ వర్మ తన వాదనను అత్యంత వేదనాభరితంగా వినిపించేడు.

అప్పుడు న్యాయమూర్తిగారు తన దగ్గరున్న చిట్టా బైటకు తీసేడు. దానిని పరిశీలించి ఇలా చెప్పేడు : "గగన్ వర్మ గారూ ! మీరు కేవలం మీ పాలనలో చేసిన పుణ్యకార్యాలనే ఇక్కడ చెప్పారు తప్ప% మీరు చేసిన అన్ని పనులనూ పేర్కొనలేదు. మచ్చుకి: కరెంటు చార్జీలు పెంచేశారు. ఆ చార్జీలు ఎంతెంత పెరిగాయో, ఆ బిల్లులు కట్టలేక ఎన్ని లక్షల మంది ప్రజలు మిమ్మల్ని బిల్లులు కట్టిన ప్రతీసారీ తిట్టుకున్నారో మీకు తెలుసా ? మా దగ్గర రికార్డు ఉంది. ఆస్తి పన్ను పెంచేశారు. పేదవాళ్ళని కూడా విడిచిపెట్టకుండా చెత్త పన్ను వసూలు చేశారు. లక్షల మంది స్కీము వర్కర్ల గోడు పట్టించుకోలేదు సరికదా వాళ్ళని జైళ్ళలో పెట్టారు. ఇళ్ళ నుంచి బైటకు రాకుండా వాళ్ళని నిర్బంధించిన సందర్భాలెన్నో మీకు గుర్తున్నాయా ? సమాజానికి జ్ఞానబోధ చేసే ఉపాధ్యాయుల ఉసురు పోసుకున్నారు. లక్షల మంది కౌలుదారులను గాలికొదిలేశారు. కోట్లాది మంది అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలను కనీసమైనా పెంచినది లేదు. ఇంకా%" న్యాయమూర్తి చెప్పబోతూంటే గగన్ వర్మ ఆపాడు.

"అయ్యా! అలాంటివి తమరు పట్టించుకోరాదని నా మనవి. ఎందుకంటే మొదటిది: నేను చేసిన పుణ్యకార్యాల ముందు ఇవన్నీ చాలా తక్కువ. పైగా మీరు శలవిచ్చిన చాలా పనులు హస్తినాపురం నుండి చక్రవర్తుల వారు పంపిన ఆదేశాలను బట్టి చేశానే తప్ప మరోటి కాదు. "

న్యాయమూర్తికి ఆగ్రహం వచ్చింది. "మూరు?డా ! మరణించాక కూడా నీ ధోరణి మారదా? ఎవరు చెప్పినదీ వినిపించుకోవా? నీ హితవు కోరి అనేకమంది నీ పాలన గురించి చెప్పిన సలహాలు, అభిప్రాయాలు అప్పుడు పెడచెవిన పెట్టావు. ఇక్కడికి చేరావు. ఆఖరిసారి చెప్తున్నాను విను ! నువ్వు చేసిన పుణ్యకార్యాలకన్నా పాపాలే ఎక్కువగా ఉన్నాయి. ఆ పాపాల లెక్కల్ని నువ్వు ఎక్కడా రాసుకోలేదు. నీ సేవకులు కూడా ఎవరూ రాసినట్టు లేదు. పైగా నువ్వెటూ ఎవరు చెప్పినా వినిపించుకునే రకం కాదని నీ సైన్యం యావత్తూ ఏకాభిప్రాయంతో ఉంది. అందుకే వాళ్ళెవ్వరూ నీకు చెప్పే సాహసం చేయలేదు. ఇక హస్తినాపురం చక్రవర్తి అంటావా ! అతగాడికి కూడా హెచ్చరిక వెళ్ళింది. అతగాడి సమయం వచ్చినప్పుడు అతడూ నీ దగ్గరకే వస్తాడు. అప్పుడు ఇద్దరూ తీరుబాటుగా మీ మీ తప్పుల వాటాలను తేల్చుకుందురు గాని. నీ అప్పీలును తిరస్కరిస్తున్నాను" అన్నాడు.

"అయ్యా! కోపగించుకోకండి. నా బాధలో నేనున్నాను. కాస్త జాలి చూపండి. నా సంగతి సరే. మరి నా స్థానంలో ఇప్పుడు పట్టాభిషిక్తుడు కాబోతున్నవాడి సంగతేమిటి? అతగాడేమైనా పుణ్యాత్ముడా? అతడికి ఈ విజయం ఎలా వచ్చింది? ఇది న్యాయమా? " అని గగన్ అడిగాడు ఉక్రోషంగా. " ఓయి గగన్ వర్మా ! మీ రాజ్యంలో ప్రజలకు నిజమైన తీర్పు చెప్పే అవకాశం ఎక్కడుంది? 'లాఠీ దెబ్బలు తినాలా లేక బెత్తం దెబ్బలు తినాలా అన్నది ఎంచుకోండి' అన్న చందాన నడుస్తున్నాయి రాజకీయాలు. ప్రజలని దోపిడీ నుంచి విముక్తి చేసే రాజకీయాలనేవి ఉన్నాయని, వాటిని కూడా ఎంచుకోవచ్చునని ప్రజలు గ్రహించనంత కాలమూ అటు లాఠీనో, ఇటు బెత్తాన్నో ఎంచుకుంటూనే వుంటారు. దెబ్బలు తింటూనే వుంటారు. గతంలో సైకిల్ తొక్కి తొక్కి చెమటలెక్కిపోయాక కాసేపు ఫ్యాన్ గాలి కింద కూర్చుందామనుకున్నారు. ఇప్పుడు ఆ ఫ్యాన్ కి బిల్లులు కట్టలేక, మళ్ళీ సైకిలెక్కుదామనుకున్నారు. ప్రజలు తమకు నిజంగా మేలు చేసే రాజకీయాలేమిటో తెలుసుకునే రోజు వస్తుందిలే. నువ్విక్కడ ఎంతో కాలం ఒంటరిగా ఉండనక్కరలేదు. నీకు తోడు ఇంకా చాలామంది పాలకుల్ని ప్రజలే ఇక్కడికి పంపుతారు." పాపం గగన్ వర్మ ! నరకంలో కూచుని ఇంకా తన పుణ్యకార్యాల లెక్కల్నే మళ్ళీ మళ్ళీ సరి చూసుకుంటున్నాడు!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## ఖాతా తెరవని కారు..

జీరో తెలంగాణలో 8 సీట్ల చొప్పున గెలుచుకుని కాంగ్రెస్, బీజేపీ సేఫ్ జోన్ లోకి వెళ్లిపోయాయి. పైకి చూస్తే గతంలో కంటే రెట్టింపు సీట్లతో బీజేపీనే ఎక్కువ లాభం పొందింది. కాంగ్రెస్ 3 సీట్ల నుంచి 8కి చేరింది. ఇక అత్యంత నష్టపోయింది బీఆర్ఎస్ పార్టీనే. కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది. ఓ దశలో ప్రధాని పదవి రేసులో ఉన్నట్లుగా చెప్పుకొన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఇది ఊహించని పరాజయమే. కాళేశ్వరం కూలి, కూతురు కవిత జైలు పాలై, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడి, ఫోన్ ట్యాపింగ్ వెంటాడుతూ ఉండగా లోక్ సభ ఫలితాలు పుండు మీద కారం చల్లాయి. చరిత్రలో తొలిసారి.. 2001లో బీ(టీ)ఆర్ఎస్ ను స్థాపించాక 2004లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని వెళ్లింది ఆ పార్టీ. ఐదుచోట్ల పోటీ చేసి అన్నింట్లోనూ గెలిచింది. 2009లో మాత్రం మహా కూటమి అంటూ టీడీపీ, లెఫ్ట్ పార్టీలతో కలిసి వెళ్లి 2 ఎంపీ సీట్లే నెగ్గింది. 2014లో తెలంగాణ ఖరారయ్యాక ఎన్నికలు జరగ్గా.. 11 చోట్ల గెలిచింది. 2019లో మాత్రం సారు.. కారు.. పదహారు అంటూ వెళ్లి బొక్కా బోర్లా పడింది. సొంత కూతురు కవితనే నిజామాబాద్ లో ఓడింది. 9 సీట్ల దగ్గర ఆగిపోయింది. ఇక ఈ ఎన్నికల్లో ఖతానే తెరవలేకపోయింది. తెలంగాణలో చిత్రం: టీడీపీ వేడుకల్లో కాంగ్రెస్ మంత్రులు ఓటమి కంటే ఓడిన తీరే.. లోక్ సభ ఎన్నికల్లో ఓటమి కంటే బీఆర్ఎస్ ఓడిన తీరే అవమానకరంగా ఉంది. 17 సీట్లలోనూ పోటీ చేసిన ఆ పార్టీ రెండింటిలోనే రెండో స్థానంలో నిలిచింది. 14 చోట్ల మూడో స్థానానికి పడిపోయింది. హైదరాబాద్ లో అయితే నాలుగో స్థానం. సాంకేతికంగా 16.68 శాతం ఓట్లు కనిపిస్తున్నా.. అవన్నీ మెదక్ వంటి బలమైన నియోజకవర్గాల్లో అధికంగా పోలైనందున వచ్చినవే. చివరగా చెప్పేదేమంటే.. తెలంగాణలో బీఆర్ఎస్ గ్రాఫ్ వేగంగా పడిపోతోందని.

## సెలవుపై సీఐడీ బాస్

సెలవులో ఉండనున్నారు. వ్యక్తిగత కారణాలతోనే తాను అమెరికా వెళ్తున్నట్టు ఆయన దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. ఈ సెలవుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి కూడా.. అనుమతించినట్టు సమాచారం. దీంతో సంజయ్.. ఓ నెల రోజుల పాటు. సెలవులో ఉండనున్నారు. సంజయ్ సెలవు పెట్టడానికి కారణం.. టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు మాజీ మంత్రి నారా లోకేష్‌లపై కేసులు పెట్టడమేనని తెలుస్తోంది. స్కిల్ కుంభకోణంలో చంద్రబాబును అరెస్టు చేయడం.. రాజమండ్రి జైల్లో పెట్టడం వంటివి సంజయ్ చుట్టూ చుట్టుకున్నాయి. అలానే ఫైబర్ గ్రిడ్ కేసులో నారా లోకేష్‌పై నా ఆయన కేసులు నమోదు చేశారు. అయితే..ఎన్నికలకు ముందు అరెస్టు చేయాలని ప్రయత్నించినా.. కోర్టు కు వెళ్లడంతో వెనక్కి తగ్గారు. టీడీపీ వేడుకల్లో కాంగ్రెస్ మంత్రులు ఇక, ఇతర నేతలపైనా కేసులు పెట్టారు. ముఖ్యంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణపైనా కేసులు నమోదయ్యాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కొత్త ప్రభుత్వం తక్షణం తనపై చర్యలు తీసుకుంటుందని సంజయ్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే ఆయన సెలవుపై వెళ్లి నట్టు భావిస్తున్నారు. ఏదేమైనా.. మరికొందరు అధికారులు కూడా సెలవుపై వెళ్లే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. ఇదిలావుంటే.. ఉన్నత విద్యమండలి చైర్మన్‌గా ఉన్న హేమచంద్రారెడ్డి కూడా.. తన పదవికి రాజీనామా చేశారు.

## ఎన్డీయేలో కింగ్‌మేకర్‌గా

విభజన అంశాలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు.. అవన్నీ సాధించుకోవాలంటే.. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉండాల్సిందే. కీలకమైన శాఖలను చంద్రబాబు కోరే అవకాశం ఉంది. 3 నుంచి 5 శాఖలు కోరే ఛాన్స్ ఉంది. టీడీపీకి 3 నుంచి 5 మంత్రి పదవులు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏ శాఖలు కేటాయిస్తారు? ఎన్ని కేబినెట్ పదవులు ఇస్తారు? ఎన్ని సహాయమంత్రి పదవులు కేటాయిస్తారు? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. మొత్తంగా కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటులో టీడీపీ చాలా కీలకమైన పాత్రమైన పోషించబోతోంది అన్నది సుస్పష్టం.

జాతీయ చంద్రుడు...

టీడీపీ అధినేతను రాజకీయ చాణక్యుడు అని ఊరకే అనలేదు. ఆయన ఎన్ని సంక్షోభాలను అయినా అవలీలగా దాటుకుంటూ వాటి నుంచే విజయ సోపానలను వేసుకోగల దిట్ట. ఆ చాతుర్యం సామర్థ్యం బాబుకు మాత్రమే ఉంది. ఒకనాడు ఢిల్లీకి బాబు వెళ్తే ఆయనకు ప్రధాని మోడీ కానీ హోం మంత్రి అమిత్ షా కానీ అపాయింట్మెంట్ ఇచ్చే పరిస్థితి ఉండేది కాదు అన్న వార్తలు వచ్చాయి. అలాగే బాబు ఢిల్లీ వెళ్తే మీడియా కూడా అపుడు పెద్దగా ఆలోచించేది కాదు. కానీ ఇపుడు బాబు అంటే జాతీయ స్థాయిలో కింగ్ మేకర్ అని అదే మీడియా రాస్తోంది. బాబు ఏపీ నుంచి ఢిల్లీ చేరుకునేంత వరకూ నేషనల్ మీడియా అప్డేట్స్ ఇస్తూ బాబు ప్రాధాన్యత ఏంటో చెప్పేసింది. ఇక బాబునే పూర్తిగా ఫోకస్ చేస్తూ జాతీయ మీడియా వార్తా కథనాలను ఎప్పటికపుడు అందిస్తోంది. బీజేపీకి ఈసారి పూర్తి మెజారిటీ రాకపోవడంతో పదహారు ఎంపీ సీట్లు ఉన్న చంద్రబాబు అత్యంత కీలకం అయ్యారు. దాంతో ఆయనను కేంద్ర ప్రభుత్వానికి ఆక్సిజన్ అని కూడా హెడ్డింగులు పెట్టి జాతీయ మీడియా ఆకాశానికి ఎత్తేస్తోంది. ఇక ఎన్డీయే కీలక సమావేశంలో బాబు నరేంద్ర మోడీ పక్కన కూర్చున్నారు అంటే ఆయనకు ఉన్న విశిష్ట గౌరవం ఏమిటి అన్నది లోకానికి బాగా తెలిసింది. చంద్రబాబు లేకపోతే మూడవసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు అయ్యే సీన్ లేదు అన్నది నిజం. దాంతో బాబుకి పెద్ద పీట వేసి మోడీ అమిత్ షా ఆయన చెప్పే విషయాలను ఆసక్తిగా వినడం ఎన్డీయే మీటింగులో స్పష్టంగా కనిపించింది. మరో వైపు చూస్తే బీహార్ లో 12 ఎంపీ సీట్లు సాధించిన జేడీయూ నేత నితీష్ కుమార్ కూడా ప్రత్యేక ఆకర్షణగా ఎన్డీయే మీటింగులో నిలిచారు. ఈ ఇద్దరు నేతల మీదనే మోడీ హ్యాట్రిక్ రికార్డు ఆధారపడి ఉంది. నిజంగా ఈ ఇద్దరూ లేకపోతే మోడీ పీఎం కుర్చీ లేనే లేదు అని ఘంటాపథంగా చెప్పాల్సిన పరిస్థితి ఉంది. ఎన్డీయేకు 293 సీట్లు వచ్చాయి. అందులో 30 సీట్ల దాకా బాబు నితీష్ కుమార్ లవే ఉన్నాయి. అంటే బీజేపీ గద్దెనెక్కడానికి ఈ ఇద్దరి సహకారం పూర్తిగా సరిపోతుంది అన్న మాట. మరో వైపు చూస్తే చంద్రబాబు మీద జాతీయ మీడియాలో వస్తున్న వార్తా కథనాలు ఏపీ సత్తా ఏంటో దేశానికి చాటి చెప్పింది. చంద్రబాబుది మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం అని ఆయన గతంలో ఎన్నో కేంద్ర ప్రభుత్వాల స్థాపనలో అత్యంత ముఖ్య పాత్ర పోషించారని కూడా జాతీయ మీడియా వార్తా కథనాలు ఇస్తోంది. ఈసారి కూడా కేంద్రంలో ఏర్పడే కొత్త ప్రభుత్వంలో బాబుది కింగ్ మేకర్ పాత్ర అని కూడా విశ్లేషిస్తోంది మొత్తానికి చంద్రబాబు ఈ రోజున జాతీయ రాజకీయాలను శాసిస్తున్నారు అని చెప్పాల్సిందే. ఇది ఒక విధంగా ఏపీకి ఎంతో మేలు చేసే విషయంగానూ ఉంటుంది. మొత్తానికి బాబు విజయం వల్ల వెనువెంటనే ఏపీకి కలిగే లబ్దిని లెక్క కట్టాలంటే కాలమే జవాబు చెప్పాల్సి ఉంటుంది.

## జగన్ ఎక్కడ కూర్చుంటారు?

ప్రతిపక్ష హోదా సమస్య రాలేదు. అంతకుముందు లీడర్ ఆఫ్ అపోజిషన్ అనే వివాదమే లేదు. రెండో పెద్ద పార్టీకి గుర్తింపు ఇచ్చేవారు. కానీ తొలిసారిగా 1977లో కాంగ్రెస్ ఓటమి తర్వాత లీడర్ ఆఫ్ అపోజిషన్ పోస్టుకి చట్టబద్ధత కల్పించారు. 1977లో రూపొందించిన నిబంధనల ప్రకారం పార్లమెంట్/ శాసనసభలో ప్రధాన ప్రతిపక్ష హోదా కలిగిన పార్టీ నేతకు కొన్ని సదుపాయాలు కల్పించారు. దాని ప్రకారం ప్రధాన ప్రతిపక్ష నేత హోదా దక్కాలంటే సభలో ఆ పార్టీకి కనీసం 10 శాతం సభ్యులుండాలి. ఈ మేరకు లోక్‌సభలో 54, ఏపీ అసెంబ్లీలో 17 సీట్లు దక్కిన పార్టీలకే ప్రధాన ప్రతిపక్ష హోదా హోదా లభిస్తుంది. నిర్ణీత సంఖ్యలో సీట్లు దక్కిన పార్టీ నాయకుడిని ప్రధాన ప్రతిపక్ష నేతగా స్పీకర్ ప్రకటిస్తారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో ఏపీ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి 135, జనసేనకి 21 , వైఎస్సార్సీపీకి 11, బీజేపీకి 8 సీట్లు చొప్పున దక్కాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా బరిలోకి దిగడంతో, ఆ పార్టీలు ప్రభుత్వంలో భాగస్వాములయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే 11 స్థానాలు మాత్రమే గెలుచుకున్న వైసీపీ ప్రతిపక్షం అవుతుంది. అయితే అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష స్థానం దక్కాలంటే ఆ పార్టీకి కనీసం 17మంది ఎమ్మెల్యేల బలం ఉండాలి. దీంతో ఇప్పుడు వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కే అవకాశం కనిపించడం లేదు.

## కాంగ్రెస్ రికార్డును బ్రేక్ చేసిన మోడీ!

మధ్య మూడు సార్లు దేశంలో కాంగ్రెస్ పార్టీ వరుసగా విజయం దక్కించుకుంది. దీంతో నెహ్రూనే ప్రధానిగా ఆయా సమయంలో పాలించారు.ఇదొక అరుదైన రికార్డు. దీనిని భేదించాలని.. నెహ్రూ రికార్డును సమం చేయాలని గతంలో ఎవరూ అనుకోలేదు. కానీ, తాజాగా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రస్తుత ఎన్నికల్లో ఇదే పని చేసింది. వ్యూహాత్మకంగా ముందుకు సాగింది. ఫలితంగా నెహ్రూ పేరిట ఉన్న రికార్డును బీజేపీ సమం చేసింది. లేదా బ్రేక్ చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ మరికొద్ది రోజుల్లోనే వరుసగా మూడోసారి ప్రధాని కానున్నారు. ఇది నెహ్రూ రికార్డును సమం చేయడంతో లెక్క. ఇక, ఇదేసమయంలో 2014 నుంచి 2024 వరకు కూడా.. బీజేపీ వరుసగా అధికారంలోకి రావడాన్ని కూడా రికార్డుగానే భావించాలి. గతంలో కాంగ్రెస్ మాత్రమే మూడుసార్లు వరుసగా అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఆ రికార్డును బీజేపీ సాధించింది. మొత్తంగా చూస్తే.. దేశాన్ని పాలించిన వారిలో నెహ్రూ.. మోడీ లు సమం కానున్నారు. నెహ్రూ.. 1947-62 మధ్య కాలంలో 16 సంవత్సరాల 286 రోజులు దేశాన్ని పాలించారు. మోడీ.. 2014-2024 మధ్యకాలంలో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఇప్పుడు మరో ఐదేళ్లు ఆయన పాలన చేయనున్నారు.

## జనం ఎందుకు ఓడించారంటే...?

**ఎమ్మెల్యేల ప్రవర్తన.. నోటి దురుసు :** ఎమ్మెల్యేల ప్రవర్తన.. నోటి దురుసు, వాళ్లు వాడిన మాటలు, అసెంబ్లీ లాంటి పవిత్రమైన స్థలంలో మనుషులను కించపరుస్తూ, ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబుని, ఆయన కుటుంబం గురించి చేసిన వ్యాఖ్యలు.. ఇవన్నీ కూడా కచ్చితంగా ప్రజల మీద ప్రభావం చూపించాయి.

**కూటమి ఏర్పాటు..**

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడటం కలిసొచ్చింది.. కూటమిని సంఘటిత శక్తిగా చేసి ఎలాగైనా ప్రభుత్వాన్ని గద్దె దించాలి అని మూడు పార్టీలు ఏ విధంగా ముందుకు వెళ్లాయో అందరూ చూశాం.

**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్..**

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రమాదకరమైన అంశంగా మారింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా మన భూములకు సర్వే చేయించి ఆ సర్వేలో వేసే రాళ్లపై ముఖ్యమంత్రి బొమ్మ ఉంటుంది అన్నది ఒకటి. పట్టాదారు పాసు పుస్తకంపై ముఖ్యమంత్రి బొమ్మ ఉండటం.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ఏ విధమైన ప్రమాదం జరుగుతుంది అనేదానిపై ప్రచారం చేశారు.

**వాలంటీర్ వ్యవస్థ..**

వాలంటీర్ వ్యవస్థ.. వైసీపీ కార్డన్. ఎమ్మెల్యేలకు, ముఖ్యమంత్రికి ఉన్న టిక్ తొలగిపోయింది. ఏ పని కావాలన్నా వాలంటీర్. వాలంటీర వ్యవస్థ ఎంత ప్రబలంగా ప్రజల్లోకి వెళ్లిపోయిందంటే.. ముఖ్యమంత్రి, వాలంటీర్లు తప్ప మిగతా ఎవరూ రాలేదు. దాంతో వైసీపీ కేడర్ లో కూడా అసంతృప్తి నెలకొంది. కొంతమంది వాలంటీర్స్ ప్రవర్తన ప్రజలకు కోపం తెప్పించింది.

**రహదారుల దుస్థితి..**

రాష్ట్రంలో రహదారులు చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. రోడ్ల దుస్థితి గురించి మొదటి నుంచి చెబుతున్నా% అది చేయకూడదు.. అని మంకుపట్టు పట్టడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది.

**సంక్షేమం చేస్తే సరిపోదు..**

సంక్షేమం చేస్తే చాలు.. ప్రజలు మమ్మల్ని ఎన్నుకుంటారు అనే ధోరణి దెబ్బతీసింది. అభివృద్ధి చేయాల్సిన అవసరం లేదు. కేవలం సంక్షేమం, సంక్షేమం, పథకాలు చేస్తే చాలు అనుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన సమయంలో ఈ ఓటర్లు మా ఓటర్లు కాదు అన్న స్థాయికి వైసీపీ నాయకులు వెళ్లిపోయారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తే చాలు ఎవరైనా అధికారంలోకి వస్తారని అనుకున్నారు. కానీ, అది నిజం కాదని ప్రజలు చూపించారు. ఏపీ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి దేశం మొత్తానికి ఒక కీలక సందేశం పంపింది. కేవలం సంక్షేమం మీదే ఆధారపడితే ప్రభుత్వాలు ఎంపిక కాబడవు. అందువల్ల ఈసారి వైసీపీ గెలిచి ఉంటే మిగతా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు కూడా ఇక సంక్షేమం చేస్తే చాలు అన్న ధోరణికి వచ్చే వాళ్లేమో. దేశాన్ని మేలుకొల్పడానికి ఏపీ ప్రజలు ఇచ్చిన తీర్పు అనుకోవచ్చు.

**చంద్రబాబు అరెస్ట్, కేసులు..**

చంద్రబాబు అరెస్ట్, రింగ్ రోడ్ అలైన్ మెంట్, కేసులు.. ఏ విధంగా కక్ష సాధింపు ధోరణితో ప్రభుత్వం వెళ్లిందో ప్రజలంతా చూశారు.. చంద్రబాబు పట్ల సానుభూతి పెంచడానికి అదొక కారణం. అనేక మంది అధికారులు హైకోర్టు ద్వారా పిలిపించబడే వారు. ఇది ఫాలో అవ్వలేదు, అది ఫాలో అవ్వలేదు అని కోర్టులు ప్రశ్నించాయి. ప్రజలకు ఎక్కువసార్లు లిటిగేషన్ వేయాల్సిన సందర్భాలు పెరిగిపోయాయి. ప్రభుత్వం విధి విధానాలు పాటించకుండా వాళ్లు ఒక ధోరణిలో వెళ్తుండటం వల్ల ప్రజలకు న్యాయస్థానాలకు వెళ్లాల్సిన అవసరం వచ్చింది. మూడు రాజధానులు అంటూ విచిత్రమైన నినాదంతో ముందుకెళ్లడం, అమరావతి రైతులతో ప్రవర్తించిన తీరు, పోలీస్ స్టేషన్ కు వెళితే న్యాయం జరుగుతుందా? అసలు ఫిర్యాదు ఇవ్వడానికే భయపడే స్థాయికి ప్రజలు వెళ్లారు.. ఇవన్నీ కూడా వైసీపీ ఘోర పరాజయానికి.. కూటమి ఘన విజయానికి కారణాలుగా చెప్పొచ్చు. కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే మన రాష్ట్రంలో అనుకూలమైన ప్రభుత్వం ఉంటే బాగుంటుంది అని ప్రజలు ఆలోచించారు. జనసేనాని పవన్ కల్యాణ్ పోరాటం.. ఈ ఫ్యాక్టర్స్ అన్నీ కూటమి విజయానికి, వైసీపీ ఓటమికి కారణం అయ్యాయని నేను అనుకుంటున్నా" అని లక్ష్మీనారాయణ విశ్లేషించారు.

## కూటమి విజయానికి అదే కారణం

ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. ఏపీలో ఐక్యంగా కూటమి పార్టీలు ప్రచారం చేశాయని.. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చిందని చెప్పారు. మరీ ముఖ్యంగా అసలు ఓటు బ్యాంకు లేని బీజేపీ కూడా.. భారీ ఫలితాన్ని రాబట్టు కోవడం వెనుక ఈ ఐక్యతే కారణమని పేర్కొన్నారు. జనసేన వంద శాతం గెలవడం.. చరిత్రాత్మక మని పేర్కొన్నారు. ఇక, తెలంగాణ ఎన్నికలపై మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని.. అయినా కూడా.. ఆ పార్టీకి ఓట్లు తగ్గాయని. దీంతో సీట్లు కూడా.. తగ్గాయనినారాయణ చెప్పారు. దీనికి ప్రధాన కార ణం.. ఓట్లు , సీట్లు లేవని.. కమ్యూనిస్టు పార్టీలను.. ఇతర పార్టీలను దూరం చేసుకోవడమేనని అన్నారు. ఓట్లు సీట్లు లేకపోయినా.. పొత్తు పెట్టుకుని ఉంటే.. ఫలితం వేరేగా ఉండేదన్నారు. ఇది తమిళనాడులో సాకారం అయిందని చెప్పారు. అక్కడ పొత్తు పెట్టుకున్న స్టాలిన్ మంచి విజయం దక్కించుకున్నారన కామ్రేడ్ తెలిపారు.

## మహిళా ఓటర్లను నమ్ముకుంటే మునిగిపోతారా?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల వేళలో.. మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు వీలుగా.. పోలింగ్ కు రోజుల ముందు 'పసుపు కుంకుమ' పేరుతో నాటి చంద్రబాబు ప్రభుత్వం వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు వేయటం తెలిసిందే. పోలింగ్ కు రోజుల ముందు వేసిన డబ్బులు కావటంతో మహిళా ఓటర్లు తమకు ఓట్లు వేస్తారని భారీగా లెక్కలు వేశారు. అదే విషయాన్ని చెప్పుకున్నారు. తమకు గెలుపు ఖాయమని.. మహిళలకు ఇచ్చిన డబ్బులు కచ్చితంగా ఓటు రూపంలో తిరిగి వస్తుందని తెలుగుదేశం పార్టీ భావించింది. కట్ చేస్తే.. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ దారుణంగా ఓటమిపాలైంది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ 151 సీట్లతో సంచలన విజయాన్నిసొంతం చేసుకున్నారు. తన ఐదేళ్ల పాలనలో డీబీటీ పద్దతి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో ప్రతి నెలా.. రెండు నెలలకు ఒకసారి డబ్బులు వారి చేతులకు వెళ్లేలా ప్లాన్ చేయటం.. బటన్ నొక్కే కార్యక్రమంతో లక్షలాది మంది మహిళలకు అన్నలా ఉన్నట్లుగా జగన్మోహన్ రెడ్డి ఫీలయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికల వేళలోనూ.. తమ సంక్షేమ పథకాల ద్వారా మహిళల చేతికి భారీగా డబ్బులు ఇచ్చిన నేపథ్యంలో.. వారు తిరిగి తమకు ఓటు రూపంలోఅధికారాన్ని కట్టబెడతారని భావించటమే కాదు.. ఇదే విషయాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. భారీగా పోలైన ఓట్లు తమకు అనుకూలంగా పడ్డాయని భావించారు. పెరిగిన మహిళా ఓటర్ల శాతం కూడా తమకు పట్టం కట్టేందుకే అన్నట్లుగా ఫీలయ్యారు. కట్ చేస్తే.. ఈసారి ఎన్నికల్లో గత ఎన్నికలకు మించి టీడీపీ కూటమికి ఏకంగా 164 సీట్లు వచ్చాయి. విపక్షానికి చివరకు ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా దక్కని పరిస్థితి. ఈ రెండు ఉదంతాల్ని చూస్తే అర్థమయ్యేది ఒక్కటే. మహిళా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి.. వారి బ్యాంక్ అకౌంట్లలో డబ్బులు వేయటం ద్వారా తమకు ఓట్లు వేస్తారని అనుకోవటానికి మించిన తప్పు పని మరొకటి లేదన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తిస్తే మంచిది. సంక్షేమ పథకాలన్నవి పేద.. అణగారిన వర్గాలు.. ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారికి చేయూతను ఇచ్చి.. వారి బతుకును మరింత సౌకర్యంగా ఉండేలా చేయటమే ప్రభుత్వ లక్ష్యంగా ఉండాలి. అందుకు భిన్నంగా ఇవాళ నీకిస్తున్నా.. ఎన్నికల వేళ నాకు ఇవ్వాలన్న వ్యాపార ధోరణితో ఎప్పటికైనా ఇబ్బందే. ఇదే విషయాన్ని ప్రతి ఎన్నికల్లోనూ మహిళలు తమ ఓటు ద్వారా స్పష్టం చేస్తున్నారని



చెప్పాలి. రాజకీయ పార్టీకి ఓటరుకు మధ్య అనుబంధం భావోద్వేగంతో ఉండాలే తప్పించి.. వినియోగదారుడికి వ్యాపారస్తుడికి మధ్యనున్నట్లుగా ఉంటే.. ఎవరికి వారు వారి లాభాలు.. ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారే తప్పించి.. ఎమోషనల్ గా కనెక్టు కాదన్న లాజిక్ ను అధికారంలో ఉన్న వారు మర్చిపోతున్నారు. మన ఇంటి చివర ఉన్న కిరాణా షాపు అతని దగ్గర వస్తువుల ధరలు ఎక్కువైనప్పటికీ చిన్న చిన్న వస్తువుల్ని ఇంటి దగ్గర ఉన్న షాపు అతను దగ్గరే కొంటాం. చిన్న వాటి కోసం దూరాన ఉండే హోల్ షాపులో తక్కువ ధరకు వస్తున్నా వెళ్లం. కానీ.. ఇంటి అవసరాలు పెద్దగా ఉన్నప్పుడు.. కాస్త కష్టమైనా.. ముఖ పరిచయం లేకున్నా తక్కువ ధరకు వస్తువులు దొరికే హోల్ సేల్ షాపుకు వెళతాం. ఎందుకో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సంక్షేమ పథకాల కోసం ప్రతి ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. కాస్తంత ఎక్కువ తక్కువ. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుణ్యమా అని సంక్షేమ పథకాలకు భారీ ఎత్తున నిధుల్ని ఖర్చు చేయటమనే సంస్కృతి ఎక్కువైంది. అలా ఇవ్వకపోతే నేరంగా మారి.. అధికారంలోకి రామన్న భయంలోకి పార్టీలు వెళ్లిపోయాయి. దీంతో అధికారంలో ఎవరున్నా కూడా సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిందే. కానీ.. ఆ పేరుతో ఓట్లు వస్తాయనుకుంటే తప్పులో కాలేసినట్లే. ఇక..ఒక వర్గాన్ని టార్గెట్ చేసి.. ఆ వర్గానికి మేలు చేస్తే ఆ వర్గంలోని వారంతా గంపగుత్తిగా ఓట్లు వేస్తారనుకోవటం కూడా భ్రమే. ఇప్పటి డిజిటల్ ప్రపంచంలో అలాంటి ఆలోచనలు కాలం చెల్లినవిగా భావించాలి. ఈ విషయం తాజాగా వెల్లడైన ఏపీ ఎన్నికల్ని చూసిన తర్వాత అయినా అర్థమవుతుందని చెప్పాలి. ఇకనైనా.. మహిళా ఓటర్లకు మేలు చేస్తే ఓట్ల వర్షమే అనుకుంటే తప్పులో కాలేసినట్లే.

# ఇది ప్రజల ఆశీర్వాదం..విజయం అధిక మెజార్టీతో నగరంలో చరిత్ర సృష్టించాం

- నన్ను, నా సతీమణి భవానీ, తండ్రి అప్పారావును చాలా ఇబ్బంది పెట్టారు- మమ్మల్ని వైకాపా వారు ఎన్నో ప్రలోభాలకు గురి చేశారు
ప్రాణం ఉన్నంత వరకూ టీడీపీలోనే ఉంటాం నగరాభివృద్ధికి తాము ప్రకటించిన మ్యానిఫెస్టోకు కట్టుబడి ఉన్నాం
- కార్యాచరణ కూడా చేపట్టాం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
తమ గెలుపు ప్రజా విజయమని, తమ విజయానంతటికీ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కృషి వల్లే సాధ్యమైందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక తిలక్ రోడ్డులోని ఎన్నికల క్యాంపు కార్యాలయంలో ఆయన జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, బీజేపీ నగర ఇన్‌ఛార్జ్ యెనుముల రంగబాబు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి సంబంధించి గతంలో ఎవరికీ రానంత మెజారిటీ తనకు వచ్చిందని, 70 వేలకు పై చిలుకు మెజారిటీ రావడం అనేది చిన్న విషయం కాదన్నారు. అదంతా తన ఘతన కాదని, టీడీపీ, జనసేన, బీజేపీ ఇలా అందరి సహకారంతో సాధ్యపడిరదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు మీడియా సమావేశాల్లో తనను చాలా విమర్శలకు గురి చేశారని, తనకు సీటు రాదన్నారు. సీటు వచ్చింది. తరువాత ఓడిపోతారని వ్యాఖ్యలు చేశారు. 70 వేలు మెజార్టీ వచ్చింది... ఇప్పుడు ఏం మాట్లాడతారు అని వైఎస్సార్‌సీపీ నాయకులు, పేటిఎం బ్యాచ్‌లను ఆదిరెడ్డి శ్రీనివాస్ నిలదీశారు. మేము చేసిన అభివృద్ధే మమ్మల్ని గెలుపిస్తుందన్నారు... మేము నిర్మించుకున్న వ్యవస్థలే మాకు విజయం చేకూరుస్తాయన్నారు... మరి ప్రజలు ఎందుకు తిరస్కరించారో ఆత్మ విమర్శ చేసుకోవాలని వైకాపా వారికి సూచించారు. హేళన చేసిన వైకాపా 11 సీట్లకే పరిమితమై ప్రతిపక్ష హోదా కూడా దక్కని స్థితికి చేరుకుందన్నారు. తన భార్య ఆదిరెడ్డి భవానీని అసెంబ్లీలో అవమానించారని గుర్తు చేశారు. తనను, తన భార్య భవానీని సుమారు 2 నెలల పాటు ప్రశాంతంగా నిద్రపోకుండా చేశారన్నారు. తనను, తన కన్న తండ్రిని చాలా ఇబ్బందులకు గురి చేశారని, చాలా ప్రలోభాలకు గురి చేశారని గుర్తు చేశారు. తమ కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ తాము తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతామన్నారు. వైకాపా వారు చాలా చిల్లర రాజకీయాలు చేశారన్నారు. రాజమండ్రి సిటీ పరంగా కూటమి నుంచి అనేక హామీలు ఇచ్చామన్నారు. నగరాభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్పష్టమైన ప్రణాళికలు తమ వద్ద ఉన్నాయన్నారు. తాను విజయం సాధించిన వెంటనే 4వ తేదీ నుంచే కార్యచరణ చేపట్టడం జరిగిందన్నారు. నగరాభివృద్ధి పరంగా తాము ప్రకటించిన మ్యానిఫెస్టోను మరో మూడు నెలల్లో అమలు పరుస్తామన్నారు. చెత్తపన్ను రద్దు చేసేందుకు, విద్యుత్ భారాలు తగ్గించేందుకు ప్రమాణ స్వీకారం అయిన వెంటనే ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. కక్షలు, వేధింపులకు దిగే పార్టీలు, మనస్తత్వాలు తమవి కాదని, ఆ ఆలోచనలు కూడా తమకు లేవన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రానికి రాజధాని తీసుకురావడమన్నారు. కంద్రంలో టీడీపీ, జనసేన పార్టీలు కీలక పాత్ర పోషించనున్నాయన్నారు. రెండు పార్టీలు కూడా కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయడమేనన్నారు. వైకాపా వారిలా అధికార దుర్వినియోగం చేయమని స్పష్టం చేశారు. పదవులు, అధికారం తమకు కొత్త కాదన్నారు. తమకు ఇలాంటి విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు. ఇది ప్రజల విజయంగా ఆయన అభివర్ణించారు. గత ఐదేళ్లుగా అన్ని వ్యవస్థలను విధ్వంసం చేశారన్నారు. కనీసం బతికేందుకు కూడా వీలులేకుండా వైకాపా వారు చేశారని ఆయన ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారన్న అన్నింటినీ సరిదిద్దుకోవాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రజలు తమకు ఇచ్చిన అధికారాన్ని సేవగానే భావిస్తామన్నారు. అధికారంలోకి వచ్చామని ఆనంద పడబోమని, ఇది ఒక బాధ్యతగా గుర్తించి ఈ రాష్ట్రాన్ని గాడిన ఎలా పెట్టాలన్న దానిపై ఫోకస్ పెడతామన్నారు. తమ సూపర్ సిక్స్ హామీలకు ప్రజలు కనెక్ట్ అయ్యారన్నారు. ప్రజలు ఇంతటి విస్పష్టమైన తీర్పును గతంలో ఎన్నడూ ఇవ్వలేదని ఆయన అభిప్రాయపడ్డారు.

## కూటమి అభ్యర్థికి భారీ మెజార్టీ రావడంతో బండారు సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు ఇరువురికి అభినందనలు తెలియజేసిన చొప్పెల్ల గ్రామం సూరపరెడ్డి సత్య జనసైన నాయకులు భారీ ర్యాలీ



**కొత్తపేట ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :**
కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో ఆలమూరు మండల జనసేన పార్టీ కన్వీనర సూరపరెడ్డి సత్య ఆధ్వర్యంలో చొప్పెల్ల గ్రామంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థికి భారీ మెజార్టీ రావడంతో చొప్పెల్ల గ్రామంలో డా.బిర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బారి బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కొత్తపేట నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి గెలిచిన బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు ఇరువురికి కొత్తపేటలో వాళ్ళ నివాసం వద్ద అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి జనసేన నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## రైతులు నల్లరకం బియ్యాన్ని ప్రోత్సహించండి డాక్టర్ చల్లా
### రైతులకు ఏరువాక విత్తనాలు పంపిణ



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
రైతులు బిపిటి 2841 వంటి నల్లబియ్యం రకాలను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. బుధవారం మండలంలోని కోటికేశవరం, శ్రీరంగపట్నం తదితర గ్రామాల్లోని రైతులకు జిల్లా ఏరువాక కేంద్రం మరియు రాజమహేంద్రవరం శాస్త్రవేత్తలు రైతులకు నూతన రకాలైన వరి విత్తనాలను పరిశోధన నిమిత్తం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ నూతన రకాలు ఎంటియు 1271, 1275,1310, బిపిటి 3082,2858,2841 వంటి రకాలను ప్రస్తుతం దాల్వాలో రైతులు పరీక్ష చేసి వాటికి అనుగుణంగా పోలిక రకాలు ఎంటియు 7029, బిపిటి 5204, వంటి రకాలతో పోల్చి ఫలితాలను విశ్లేషించి రైతులకు సిఫార్సు చేస్తున్నామన్నారు. బిపిటి 2841 వంటి నల్ల బియ్యం అధిక పోషక విలువలు కలిగి ఉన్నాయని రైతులు వాటిని ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ పి అమ్మాజీ, డాక్టర్ ఎస్ హేమజ్యోతి, వ్యవసాయశాఖ అధికారులు కే శ్రీనివాస్, మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు తెలిపి పురందరేశ్వరి
### కార్యకర్తలతో మమేకమైన పురందరేశ్వరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో బిజెపి కీలకపాత్ర వహించడంలో తనదైన ముద్రవేసి అత్యధిక మెజారిటీతో రాజమండ్రి పార్లమెంటులో విజయం సాధించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ పరిధిలో ఉన్న ముఖ్య నాయకులు మరియు మండల అధ్యక్షులతో సమావేశమై పార్టీ కేడర్ కి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు బొమ్ముల దత్తు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు పాల్గొని పురందరేశ్వరిని సాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు పలువురు పుష్ప గుచ్చాలు,మరియు సాల్వాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి,కోడురి లక్ష్మీనారా యణ,రొంగల గోపీ శ్రీనివాస్, పరిమి రాధాకృష్ణ,క్రిష్ణ భగవాన్, నర్సిపల్లి హరిక తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరం అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఈ ఏడాది కూడా తాజాగా శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలు గత నాలుగైదేళ్ళుగా ప్రతీ ఏటా నిర్వహిస్తూ వస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తూ ఐదేళ్ల పూర్తి అయిన చిన్నారులను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి విద్యాభ్యాసానికి ఉత్తీర్ణులను చేస్తూ ఒక యోగ్యత పత్రాన్ని ఇచ్చి, వారికి సూటు, కోటు, బూటు, టై ధరింపజేసి, గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహిస్తారు. ఇది ఆ చిన్నారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఆ అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలే స్వయంగా చేర్చుతారు. ఈ క్రమంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరంలోని ఐసిడిఎస్ కార్యాలయం కత్తిపూడి సెక్టార్ పరిధిలోని నెల్లిపూడి అంగన్వాడీ 2 కేంద్రంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఓ బాలునికి గ్రాడ్యుయేషన్ డే వేడుకను నిర్వహించారు. శంఖవరం ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలోని శంఖవరం మండలంలో 75 మంది, అలాగే రౌతులపూడి మండలంలో 68 మంది చొప్పున ఐదేళ్లు పూర్తైన చిన్నారులు ఉన్నారు. వీరు అందరికీ రోజూ వారీగా ఈ వేడుకలను నిర్వహించ నున్నారు. కాగా బుధవారం నాటి నెల్లిపూడి కార్యక్రమానికి సిడీపీఓ. టడీఆర్.పద్మావతి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను తప్పకుండా పంపించాలని తల్లి దండ్రులను కోరారు. అదేవిధంగా మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లను ఆదేశించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంగన్వాడీ కేంద్రం ఆవరణలో కొన్ని మొక్కలను కూడా నాటారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి సెక్టార్ సూపర్ వైజర్ బి.వెంకటరజని, అంగన్‌వాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజల గెలుపు..అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగిలి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :**
అభివృద్ధి జరగాలన్నా.. సంక్షేమం అందాలన్నా ... ఎన్డీఏ కూటమి ద్వారానే సాధ్యమని ప్రజలు నమ్మి తమను గెలిపించారని, ఇది ప్రజల గెలుపు... అని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ బాలయోగి పేర్కొన్నారు. స్థానిక మెట్ల రమణబాబు నివాసంలో పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలు వైసిపి పరిపాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలందరికీ సంక్షేమం అందలేదని, ఒక చేత్తో పెట్టడం.. మరో చేత్తో లాక్కోవడం జరిగిందన్నారు. అలాగే ఏ విధంగా టాక్సులు పెంచారో ప్రజలందరూ చూసారని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోని ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని, ఎక్కడా ప్రజల పక్షాన పనిచేయలేదన్నారు. గడచిన అయిదు సంవత్సరాలలో వైసిపి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ప్రజల పక్షాన వైసిపి నిలబడి సమస్యలపై పోరాడిన దాఖలాలు లేవన్నారు. గడచిన ఐదు సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను ఎన్నికల క్యాంపెయిన్‌లో జిల్లాలో ప్రతీ గ్రామంలోని ప్రజలవద్దకు వెళ్ళిన తరుణంలో 2014లో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధే తప్ప.. 2019 ఎన్నికల నాటి నుండి గ్రామాలలో వైసిపి అభివృద్ధి ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. ఎన్డీఏ కూటమి 164 స్థానాలు, ఎంపి 21 స్థానాలలో విజయం సాధించిందన్నారు. అలాగే తన పుట్టిన రోజున చంద్రబాబునాయుడు తన ఎంపిగా ప్రకటించారని, జిల్లాలో ఏడు అసెంబ్లీ అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి తీసుకువస్తానని చెప్పానన్నారు. అనంతరం మెట్ల రమణబాబు మాట్లాడుతూ సమస్యలపై ప్రశ్నించేవారిపై అక్రమంగా కేసులు పెట్టడం, దాడులు చేయడం వంటి వాటిని ప్రజలందరూ గమనించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిక్కాల గణేష్, తిక్కిరెడ్డి నేతాజీ, నల్లా స్వామి,బొర్రా చిట్టిబాబు, ఆశెట్టి అదిబాబు,నల్లా స్వామి, దున్నాల దుర్గ, ,బొర్రా ఈశ్వరరావు, మాకిరెడ్డి పూర్ణిమ్మ,జనసేన నాయకులు యాళ్ల సతీష్, నల్లా శ్రీధర్, ఏడిద శ్రీను,, వలవల శివరావు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ విజయంపై కుడుపూడి హర్షాతిరేకాలు
### ఇంటింటికి స్వీట్లు పంచిపెడుతూ 3వ డివిజన్‌లో సంబరాలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి ప్రజలు అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో స్థానిక 3వ డివిజన్‌లో సంబరాలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని రచ్చబండ, రాజేంద్రనగర్ కృష్ణుడి ఆలయం, సుబ్బారావు పేట రామాలయం వద్ద కేక్ కట్ చేసారు. 100 కేజీల స్వీట్లను ఇంటింటికి పంచిపెట్టి ఎన్డీఏ కూటమిని విజయం కట్టబెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుడుపూడి మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం శుభపరిణామన్నారు. ఆయన నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి, సంక్షేమంలో దుసుకుని పోతుందన్నారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో 70 వేల మెజార్టీతో ఆదిరెడ్డి వాసుని ప్రజలు గెలిపించారని హర్షం వ్యక్తం చేసారు. ఆయన నాయకత్వంలో రాజమహేంద్రవరం అభివృద్ధి చెందుతుందని, రాబోయే గోదావరి పుష్కరాల సమయానికి నగరాన్ని తీర్చిదిద్దుతారన్నారు. ఆయనకు గెలుపునకు కృషిచేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియచేస్తూ ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పెద్దలు,మహిళలు,యువత పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పర్యావరణ దినోత్సవం

**ఏలేశ్వరం,విశ్వం వాయిస్ న్యూస్ :**
ఏలేశ్వరం,శాఖాగ్రంధాలయంలో బుధవారం, 23వరోజు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిబిరము కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినివిద్యార్థులచే ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించడం జరిగినదిపర్యావరణ పరిరక్షణ కొరకు భారీ ర్యాలీనిర్వహించడమై నదిఈకార్యక్రమంలోఉపాధ్యాయులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెన్నశ్రీనివాస్ మువ్వలలోవప్రసాద్, పి.ఈ.టిచారి,ఎం.విజయలక్ష్మి మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నతప్రధానోపాధ్యాయులు వి. వెంకట రమణ ఉపాధ్యా యులు గణపతి మామిడిరా ముఇత రఉపాధ్యాయు లు పాల్గొన్నారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్నితగ్గించాలని కోరారు. ఈకార్యక్రమంలోసుమారు50మందివిద్యార్థులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమం లోగ్రంథపాలకుడుక వికొండల. సత్యనారాయణఆధ్వర్యంలోనిర్వహించడం జరిగినది.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెన్నశ్రీనివాస్ మహిళలు,యువత పాల్గొన్నారు.





# పొలిటికల్ పవర్ స్టార్





ఏపీ కురుక్షేత్రంలో జనసేనాని సత్తా.. అదును చూసి వైసీపీని కోలుకోలేని దెబ్బకొట్టడంలో కీరోల్!

ఆయన లెక్క వేరు. అవును.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తిక్క వెనుక ఓ లెక్క ఉంది.

ఆ లెక్కే ఇప్పుడు నవ్యాంధ్రలో కూటమి విజయానికి కారణమైంది.

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

నమ్మిన సిద్ధాంతం కోసం.. అనుకున్న లక్ష్యం కోసం.. అతనిది అవిశ్రాంత పోరాటం. పదేళ్ల నిరీక్షణ, నిరంతర శ్రమతో పోరాడి నిలిచి గెలిచారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. 2014లో టీడీపీకి సహకరించి.. 2019లో ఒంటరిగా పోటీ చేసి ఓడినా.. ప్రజాక్షేత్రం నుంచి ఆయన వెనక్కి వెళ్లలేదు. 2024 ఎన్నికల్లో గెలుపు కోసం నాలుగేళ్లుగా శ్రమించారు పవర్ స్టార్ పవన్ కల్యాణ్. ప్రధానంగా ఓట్లు చీలకుండా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏర్పడటం కోసం పవన్ చేసిన ప్రయత్నాలు అంతా ఇంత కావు. చంద్రబాబుతో పొత్తుకు ససేమీరా అన్న బీజేపీని ఒప్పించి పొత్తు కుదర్చడంలో పవన్ కీరోల్ ప్లే చేశారు. ఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలిసినోడు గొప్పోడు.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలోని డైలాగ్ ఇది. పగిలేకొద్దీ గ్లాసు పదునెక్కుతోంది.. ఇది మరో సినిమాలోని డైలాగ్.. ఏపీ ఎన్నికల కురుక్షేత్రంలో ఈ మాటలు జనసేనానికి సరిగ్గా సరిపోతాయి. నాలుగు పెళ్లిళ్లు అంటూ హేళనలు, రెండుచోట్లా ఓడిపోయాడంటూ అవహేళనలు.. చివరకు తనతో సెల్ఫీలు దిగేందుకు ఎదురుచూసిన నేతలు కూడా తనను విమర్శించే పరిస్థితి. కానీ ఆయన లెక్క వేరు. అవును.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తిక్క వెనుక ఓ లెక్క ఉంది. ఆ లెక్కే ఇప్పుడు నవ్యాంధ్రలో కూటమి విజయానికి కారణమైంది.

**పవన్ కల్యాణ్ త్యాగం :** ఏపీ ఎన్నికల్లో టీడీపీ విజయానికి కారణాలను విశ్లేషిస్తే.. ప్రధానంగా వినిపించేవి చంద్రబాబు అనుభవం.. పవన్ కల్యాణ్ త్యాగం. 2019 ఎన్నికల్లో భీమవరం, గాజువాక రెండింటిలోనూ పవన్ ఓడిపోయినప్పుడు.. ఆయనకు రాజకీయాలు ఎందుకనే విమర్శలు వచ్చాయి. కానీ ఆయన వెనుకడుగు వేయలేదు. దత్తపుత్రుడు, ప్యాకేజీ స్టార్ అంటూ సెటైర్లు పేలాయి. 175 స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దించే సత్తా కూడా లేదంటూ ఎత్తిపొడుపు మాటలు వచ్చాయి. అయినా ఆయన కుంగిపోలేదు. అన్నీ భరించాడు.. అదను చూసి వైసీపీని కోలుకోలేని దెబ్బకొట్టడంలో కీలకపాత్ర పోషించారు పవన్ కల్యాణ్.

**పక్కా ప్రణాళికతో ముందుకు :** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ విజయానికి చంద్రబాబు విజనరీ, అభివృద్ధి చేస్తారనే ఏపీ ఓటర్ల నమ్మకం ఎంత నిజమో పవన్ కళ్యాణ్ త్యాగం, కృషి కూడా అంతే కారణం. 2019 ఎన్నికల తర్వాత వ్యూహం మార్చిన పవన్ కల్యాణ్.. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగారు. బీజేపీతో పొత్తులో కొనసాగుతూ వచ్చిన పవన్ కల్యాణ్.. స్కిల్ కేసులో చంద్రబాబు జైలుకు వెళ్లినప్పుడు ఆయనకు సంఘీభావం ప్రకటించి.. పొత్తు ప్రకటించారు. ఈ పరిణామంతో ఏపీలో రాజకీయాలు మారిపోయాయి. టీడీపీతో జట్టుకట్టిన పవన్.. బీజేపీని కూడా కూటమిలోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. పొత్తు కోసం ఒకానొక సమయంలో తాను మోదీ, అమిత్‌షాతో తిట్లు తిన్నానంటూ చెప్పారు పవన్. చివరకు ఆయన ప్రయత్నాలు ఫలించి బీజేపీ.. టీడీపీ, జనసేనతో జట్టు కట్టింది.

**తాను తగ్గి.. కూటమికి అండగా నిలిచి :** ఎలాగోలా పొత్తు కుదిరినప్పటికీ.. సీట్ల కేటాయింపులో చిక్కులు వచ్చాయి. అప్పుడు కూడా పవన్ కల్యాణ్ వెనక్కి తగ్గారు. చివరకు జనసేన సీట్లను బీజేపీకి త్యాగం చేసి.. కూటమి నిలబడటానికి కారణమయ్యారు. సంచలన విజయానికి బాటలు వేశారు. మొదట 23 అసెంబ్లీ, మూడు లోక్సభ స్థానాల్లో బరిలోకి దిగాలని పవన్ భావించారు. కానీ బీజేపీ మరిన్ని స్థానాలకు పట్టుబట్టడంతో రెండు ఎమ్మెల్యే సీట్లను బీజేపీకి వదులుకున్న పవన్.. చివరకు నాగబాబు బరిలోకి దిగుతారని భావించిన అనకాపల్లి ఎంపీ సీటును కూడా త్యాగం చేశారు. ఇక కూటమి అధికారంలోకి వస్తే రెండున్నరేళ్లు సీఎం పదవిని అడగాలంటూ హరిరామజోగయ్య లాంటి సీనియర్లు పదేపదే సూచించినా పవన్ కల్యాణ్ ఆ డిమాండ్ చేయలేదు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు అనుభవం అవసరం అంటూ తాను తగ్గి కూటమికి అండగా నిలిచారు. ఆ రకంగా చారిత్రక విజయానికి కారణంగా నిలిచారు పవర్ స్టార్.

**వ్యూహం మార్చి.. బీజేపీతో జట్టు కట్టి :** 2019 ఎన్నికల్లో తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేసిన జనసేనాని కామ్రేడ్లతో పాటు బీఎస్పీతో కలిసి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో రెండుచోట్ల పోటీ చేసిన పవన్ ఓడిపోయారు. పార్టీ తరపున పోటీ చేసిన వారిలో కేవలం ఒక్కరు మాత్రమే గెలిచారు. దీంతో పవన్ రాజకీయ భవిష్యత్ పూర్తిగా డైలమాలో పడిపోయింది. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న పవన్ కల్యాణ్ పూర్తిగా వ్యూహం మార్చేశారు. తిరిగి బీజేపీకి దగ్గరయ్యారు. వారితో స్నేహంగా ఉంటూనే మరోవైపు తెలుగుదేశం పార్టీతో దోస్తీకి సిద్ధమయ్యారు. వైసీపీపై కలిసి పోరాడేందుకు సిద్ధమని పదే పదే ప్రకటించారు. ఓవైపు తెలుగుదేశంతో కలిసి నడిచేందుకు బీజేపీ నుంచి అభ్యంతరాలు వ్యక్తమైనప్పటికీ పట్టు విడవకుండా ప్రయత్నాలు సాగిస్తూనే వచ్చారు. ఓవైపు బీజేపీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతూనే మరోవైపు టీడీపీ నేతలతో కూడా టచ్ లో ఉన్నారు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత స్పీడ్ పెంచిన పవన్..ఏపీ పాలిటిక్స్‌లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. బీజేపీపై ఒత్తిడి పెంచుతూ ఫైనల్‌గా పొత్తును కుదుర్చడంలో సక్సెస్ అయ్యారు పవన్.

**కూటమి ప్రభుత్వంలో కీలకపాత్ర**

బీజేపీ కూడా జనసేన, తెలుగుదేశంతో కలిసి నడిచేందుకు అంగీకరించడంతోనే ఈ కూటమికి ఈ విజయం దక్కింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ టీడీపీతో జతకలిసేందుకు చాలాకాలం సాగదీసింది. ఒకవైపు ఎన్డీయేలోనే ఉన్న పవన్ కల్యాణ్ చొరవ తీసుకుని చేసిన ప్రయత్నాలు, మరోవైపు ఏపీలో అధికార వైసీపీకి అనుకూల పరిస్థితులు లేవని కేంద్ర నిఘావర్గాలు ఇచ్చిన రిపోర్ట్‌తోనే బీజేపీ పొత్తుకు ఒప్పుకున్నట్లు టాక్. చివరికి మూడు పార్టీలు కలిసే ఎన్నికల సమరంలో దిగి విజయతీరాలకు చేరాయి. కూటమిలో కీలకంగా ఉన్న పవన్.. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. కేబినెట్‌లో చేరే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వంలో ఆయన కీలకపాత్ర పోషిస్తారని జనసేన అభిమానులు భావిస్తున్నారు.

## ఆయన వెనుక ఉన్నది అతడే ఆయనకు అతడే శక్తి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాంచంద్రపురం శాసన సభ్యులు వాసంశెట్టి సుభాష్ కు కర్త, క్రియ అతనే. మూడు నెలల్లోనే అసెంబ్లీ తలుపు తడుతున్న సుభాష్ వెనక నడిపించిన వ్యక్తి అమలాపురానికి చెందిన గంధం పల్లంరాజు. టికెట్ రేసు నుంచి గెలుపు వరకు అతని ప్రయత్నం అజరామం. కాపు, శెట్టిబలిజ కులాల ఐక్యత కు వారు ఇద్దరూ బీజం వేశారు. టిడిపి పార్టీ లో సుభాష్ ను చేర్చడం లో పల్లంరాజు దే పట్టు. కుల సమీకరణ లో రామచంద్రపురం శెట్టిబలిజ కు ఇస్తారని తెలియడంతో పల్లంరాజు వ్యూహాత్మకంగా పావులు కదిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సహకారం ఉండటంతో అప్పటివరకు చంద్రబాబు నాయుడు వద్ద వున్న లిస్ట్ లో వున్న మరో వ్యక్తి పేరు పక్కకు జరిగింది. దాంతో అనుహింగా సుభాష్ రామచంద్రపురం టిడిపి టిక్కెట్ దక్కించుకున్నారు. సుభాష్ గెలుపు పోల్ మానేజ్మెంట్ మొత్తం తన నెత్తిని ఎత్తుకున్న పల్లంరాజు అహర్నిశలు శ్రమించారు. నియోజకవర్గం కొత్త కావడంతో త్వరితగతిన అక్కడ వారితో మమేకం అవుతూ సుభాష్ విజయం లో పల్లంరాజు కీలక పాత్ర పోషించారు. మంగళవారం సాయంత్రం సుభాష్ కుటుంబ సభ్యులు పల్లంరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జూలై 20వ తేదీన ఆర్యాపురం కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికలు

### నోటిఫికేషన్ విడుదల చేసిన కలెక్టర్ మాధవిలత




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:**

ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నెం.3127 రాజమండ్రి పాలకవర్గం ఎన్నికలు జూలై 20వ తేదీన జరుపుటకు నిర్ణయిస్తూ జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కే.మాధవి లత ఎన్నికల నోటిఫికేషన్ జారీచేసారు. ఎన్నికల అధికారిగా కొవ్వూరు డివిజనల్ సహకార అధికారి వి.కృష్ణ కాంత్ ని నియమించారు.ఈఎన్నికల ప్రక్రియ నిమిత్తం జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం నామినేషన్లు స్వీకరణ 11న, 13న ఉపసంహరణ,20వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి.ఇందుకు అర్హత గల ఓటర్ల జాబితాను తయారు చేయడానికి ఎన్నికల షెడ్యూల్ ప్రకారం 4న తుది జాబితాను ప్రకటించుటకు కార్యాచరణ చేపడుతున్నట్లు ఎన్నికల అధికారి తెలియజేసారు.

## వైకాపా పదవులకు దూడల శివకుమార్ రాజీనామా



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

శంఖవరం మండలం కొంతంగి గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సచివాలయ సమన్వయకర్త, గ్రామ పార్టీ అధ్యక్ష పదవులకు దూడల శివకుమార్ బుధవారం రాజీనామా చేసారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కొంతంగి నుంచి ఆయన ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసారు. ఈ జోడు పదవులూ తనకు మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్ ప్రోద్బలంతో సంక్రమించాయని ఆయన పేర్కొన్నారు. ఆ నాటి నుండి నేటి వరుకూ నిబద్ధత కలిగిన కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి శ్రమించి ప్రజలకు సేవ చేసాననీ, అయితే ప్రస్తుత 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తమ గ్రామం నుంచి ఆధిక్య ఓట్లు రానందుకు నైతక భాధ్యత వహిస్తూ, ఇప్పటికే ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ, రాష్ట్ర స్థాయిలో పార్టీ ఓటమిని జీర్ణించుకోలేక తాను ఈ రాజీనామా నిర్ణయాన్ని తీసుకున్నాను అన్నారు. తన రాజీనామా లేఖను పార్టీ కార్యాలయానికి పంపానని దూడల శివకుమార్ తాను మీడియాకు విడుదల చేసిన ఆ ప్రకటనలో వెల్లడించారు.

## గుమ్ములూరులో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:**

మండలంలోని గుమ్ములూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు మొక్కలు నాటారు. మానవ మనుగడకు మొక్కలు ఏ విధంగా దోహదపడతాయో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, ప్రపంచ పర్యావరణ దినోత్సవ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది జాకబ్ రాజు, నాగేశ్వరరావు, నూకరాజు, విఆర్ఓ రామకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవితేజ, గ్రామ పోలీసు ఝాన్సీ లక్ష్మీబాయి, రామకృష్ణ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్లమెంట్ సభ్యురాలు పురంధేశ్వరిని సత్కరించిన అనుశ్రీ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

టిడిపి,జనసేన,బిజెపి కూటమి తరపున రాజమహేంద్ర వరం నగర ఎంపీగా విజ యం సాధించిన పురందేశ్వ రిని జనసేన పార్టీ రాజ మండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ ప్రత్యేకంగా కలిసి సాలువాతో మరియు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినం దనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ పురం దేశ్వరి అనుశ్రీ మరియు కార్యవర్గానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నల్లంశెట్టి వీరబాబు, సిటీ కార్యదర్శులు గుణ్ణం శ్యాంసుందర్, అల్లాటి రాజు, విన్నావాసు, సిటీ సంయుక్త కార్యదర్శి వట్టికుట్టి వేణుగోపాల్ కృష్ణ, మరియు జనసేన నాయకులు ఇంద్ర విజయ్ పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని

### పురస్కరించుకుని ఆకట్టుకున్న పర్యావరణ పరిరక్షణ చిత్రాలు



**కొత్తపేట ఆత్రేయపురం,విశ్వం వాయిస్ న్యూస్.**

ర్యాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద అనూస్ హోమ్ లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో చిన్నారులు పాల్గొని పర్యావరణాన్ని రక్షించాలని వేసిన చిత్రాలు విశేషంగా కట్టుకున్నాయి. అనంతరం చిన్నారులు తెలుగు, ఇంగ్లీష్, హిందీ మూడు భాషల్లో పర్యావరణ ఆవశ్యకతను తెలియజేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్యామ్ జాదూగర్,తేజశ్రీ, అన్నపూర్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఎందుకు ఓడిపోయానో అర్థం కావడం లేదు అదే నేను చేసిన తప్పా? జక్కంపూడి రాజా

## నేను చేసిన తప్పేంటో, నన్ను ఎందుకు ఓడించారో తెలియడం లేదు రాజకీయాల్లో చూడాల్సింది ఇంకా చాలా ఉందని అనిపిస్తోంది



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
రాజానగరంలో తమ ఓటమిపై మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్పందించారు. తూర్పుగోదావరి రాజమండ్రిలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓటమి జీర్ణించుకోలేకపోతున్నానని, తనను ప్రజలు ఎందుకు ఓడించారో అర్థం కావడం లేదని వాపోయారు. ప్రజలు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా తీసుకోలేకపోతున్నానని చెప్పారు. ఆఖరి శ్వాస వరకు వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబంతోనే నడుస్తానని అన్నారు.చిన్ననాటి నుంచి రాజకీయాలను చాలా దగ్గరగా చూశాను. రాజకీయాల్లో కింద పడటం, లేవడం చాలా సార్లు చూశాను. కానీ నేను చేసిన తప్పేంటో, నన్ను ఎందుకు ఓడించారో తెలియడం లేదు. రాజకీయాల్లో చూడాల్సింది ఇంకా చాలా ఉందని అనిపిస్తోంది. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే నైజం చంద్రబాబుది కాదు. రాజకీయాలలో విలువలు పాటించే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. లక్షల కోట్ల రూపాయలు ప్రజా సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం ఖర్చు పెట్టింది. మారల్సింది మా మైండ్ సెట్ అని అనుకుంటున్నాను.అది నా తప్పా?ఏరోజు నా భార్యతో గాని నా పిల్లలతో గాని 10 నిమిషాలు కూర్చున్న పరిస్థితి లేదు. నా కాళ్లకు వ్యాధి ఉన్నా, నడవలేని స్థితిలో ఉన్నా నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు కాలినడకన తిరిగాను. ప్రజలే జీవితం అనుకుని భ్రమలో ఇప్పటిదాకా బతికాను. నన్ను కన్నతల్లికి, అమ్మమ్మకి ఒంట్లో బాగోలేకపోయినా వారి దగ్గర ఉండలేకపోయాను. ప్రజలు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా తీసుకోలేకపోతున్నాను. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. కానీ ఈ రకమైన ఓటమిని చవిచూస్తామని అనుకోలేదు. రాజకీయాల్లో ఎదురు దెబ్బలు తగిలినా మా నడవడిక మారదు. లక్షల రూపాయలు విలువ చేసే భూములను పేదలకు ఉచితంగా ఇచ్చాను అది నా తప్పా? రాజకీయాల కోసం నేను చేసిన అప్పులుకు నా ఆస్తులు మొత్తం అమ్మినా సరిపోవు.జగనే రియల్ హీరో..ధనుంజయ రెడ్డి లాంటి చెత్త అధికారిని పెట్టుకోవడం వల్ల ఎమ్మెల్యేలు చాలా ఇబ్బంది పడ్డారు. ఎమ్మెల్యేలను రేపు.. ఎల్లుండి అంటూ ఐదు సంవత్సరాల తరబడి ఆయన తిప్పించుకున్నారు. ప్రజలకు సేవ చేయడం కోసం ధనుంజయ రెడ్డి కాళ్ల చుట్టూ తిరిగేవాళ్లం. ధనుంజయ రెడ్డిని ముఖ్యమంత్రి గుడ్డిగా నమ్మారు. సచివాలయంలో అధికారులు కూడా సరిగా స్పందించేవారు కాదు. జగన్మోహన్ రెడ్డి ఓడినా, గెలిచిన ఆయన రియల్ హీరో. జగన్ చుట్టూ ఉన్న పనికిమాలిన అధికారులు ఆయనను తప్పుదోవ పట్టించారా"ని జక్కంపూడి రాజా ఆవేదన వ్యక్తం చేశారు.

# జనసేన అభ్యర్థి బత్తుల ఘనవిజయం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన బత్తుల బలరామకృష్ణ 34,047 వేల ఓట్ల మెజారిటీతో వైసిపి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పై ఘన విజయం సాధించారు. టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు బత్తుల బలరామకృష్ణ విజయంలో తమ వంతు సహకారాన్ని అందించారు. జనసేన తరపున బత్తుల బలరామకృష్ణను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది మొదలుకొని టిడిపి శ్రేణులు గెలుపు బాధ్యతను తమ భుజాలపై వేసుకొని విజయానికి కష్టపడ్డారు. గత ప్రభుత్వంపై వ్యతిరేకత ,పార్టీ సీనియర్ నాయకులను పట్టించుకోకపోవడం టిడిపి నాయకులు కలిసి పని చేయడం వల్ల బత్తుల విజయం చేసుకున్నారు.

# మలేరియా మాసోత్సవ అవగాహన సదస్సు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక వై జంక్షన్ వద్ద ఉన్న కంబాలపేట అర్బన్ హెల్త్ సెంటర్ నందు మలేరియా మాసోత్సవాలలో భాగంగా బుధవారం మలేరియా సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డాక్టర్ శ్రీహరి బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రత తో ఉంచుకోవడం గురించి,నీటి నిల్వలు లేకుండా చేసుకోవడం గురించి, మలేరియా దోమలను నిర్మూలించుకుని మలేరియా వంటి దోమకాటు వ్యాధులను రాకుండా అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా అదనపు మలేరియా అధికారి డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ దిలీప్, డాక్టర్ లావణ్య, డాక్టర్ సింగ్,సూపర్వైజర్ డీడీ భవానీ, ఏఎన్ఎమ్ లు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి
# కూటమి కాంగ్రెస్‌తో చేతులు కలపాలి

ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు ఈ రెండు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం
కాంగ్రెస్ కు మద్దతు ఇస్తే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యం ఎమ్మెల్యేలకు చేతులెత్తి
మొక్కుతున్నాకాంగ్రెస్ తో కలిసేందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లపై ఒత్తిడి తీసుకురావాలి
మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు




**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:**
బీజేపీ కి కావలసినంత మెజారిటీ రాని పరిస్థితుల్లో కూటమి నాయకులు కాంగ్రెస్ పార్టీ తో జత కట్టి రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు కోరారు. మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2014 లో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తానని చెప్పి చంద్రబాబును మోడీ మోసం చేశారన్నారు. ప్రత్యేక హెూదా కి బదులు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చాడన్నారు. అప్పుడు మోడీకి కావలసినంత మెజారిటీ వుండటం తోనే ఇలా చేశారన్నారు. మరోసారి అతనిని నమ్మి చరిత్ర హీనులుగా మిగలవద్దన్నారు. నిన్న జరిగిన ఓ ప్రెస్ మీట్ లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ చంద్రబాబు, గడ్కరీ లు తమ స్నేహితులేనని చెప్పడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లు ఇందుకు తగిన ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఇంకో వైపు టీడీపీ, జన సేన పార్టీ ఎమ్మెల్యేలు అంతా కాంగ్రెస్ తో జతకట్టేందుకు అధినాయకులపై తగిన ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ విషయంలో ప్రతి ఎమ్మెల్యేకు తాను చేతులెత్తి మొక్కుతున్నట్లు చెప్పారు. ఈ రాష్ట్రాభివృద్ధి కోసం కొన్ని త్యాగాలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొడవళ్ళ వెంకట సుబ్బారావు, నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మగ్గం జాకబ్ రాజబాబు, పార్టీ నేతలు వల్లభ దాసు వీర వేంకట సత్యనారాయణ, కామన ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పట్ల ప్రజా తీర్పు బాధాకరం కంటే
## నిస్వార్ధ సేవలు అందించడమే తప్ప



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి అహర్నిశలు శ్రమించిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఇచ్చిన తీర్పు చాలా బాధాకరమని జిల్లా వ్యవసాయసలహా మండలి సభ్యులు కంటే వినయ్ తేజ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన బూరుగుపూడి తన స్వగృహంలో పాత్రికేయులతో మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి, నియోజకవర్గంలో జక్కంపూడి రాజాకు ప్రజలు ఇచ్చిన తీర్పు చాలా ఆవేదన కలిగించిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని చుట్టూ ఉన్న అధికారులు, కొద్దిమంది అధికార పెద్దలు క్షేత్రస్థాయిలో నిజాలు వెల్లడించకుండా ఆయనను తప్పుదోవ పట్టించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. అదే విధంగా రాజానగరం నియోజకవర్గంలో గత ఏ ప్రభుత్వంలో చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమంతో ప్రతి కుటుంబానికి ఎంతో లబ్ధి చేకూర్చి, కరోనా వంటి కష్టకాలంలోను ప్రాణాలను పణంగా పెట్టి అన్ని విధాలుగా వైద్య సేవలతో పాటు జక్కంపూడి రామ్మోహన్ రావు ట్రస్ట్ ద్వారా కష్టకాలంలో ఉన్న వారికి ఎన్నో సేవలందించిన జక్కంపూడి కుటుంబానికి ఇటువంటి పరిస్థితి రావడం మరింత తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. రాజకీయంగా తూతూ మంత్రంగా కాకుండా, నిస్వార్ధంగా సేవ చేయడమే ఓటమికి కారణమా అన్న అనుమానం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ప్రజా తీర్పును శిరసా వహిస్తామని, మరల ప్రజలతో మమేకమై రెట్టించను ఉత్సాహంతో ముందుకు సాగే విధంగా వైసిపి నాయకులు కార్యకర్తలు మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. పార్టీ శ్రేణులకు తాను అందుబాటులో ఉండి, పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎన్డీఏ శ్రేణులతో పాటు వైసీపీ కోవట్లకు అభినందనలు తెలియజేశారు. బూరుపూడి గ్రామ అభివృద్ధికి తాను సుమారు 40 లక్షల రూపాయలు ఖర్చు చేశానని, గ్రామ అభివృద్ధి కోసం అధికారపార్టీకి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

# బత్తుల బలరామకృష్ణ గెలుపుతో చిన్నకొండేపూడి గ్రామంలో కేక్ కట్ చేసి పంచిన వరదా చిన్ని



**సీతానగరం విశ్వం వాయిస్ దినపత్రిక:**
సీతానగరం మండలం చిన్న కొండేపూడి రామాలయం నందు బత్తుల బలరామకృష్ణ గెలుపును పురస్కరించుకుని కూటమి నాయకులకు ,కార్యకర్తలకు వరదా చిన్ని భారీ కేక్ ను కట్ చేసి పలువురికి పంచారు. ఈ సందర్భంగా వరదా చిన్ని విలేకరులతో మాట్లాడుతూ బత్తుల బలరామకృష్ణ ఎన్నడూ లేని విధంగా భారీ మెజార్టీతో గెలవడం శుభ పరిణామం అని అన్నారు. బలరామకృష్ణ రాజానగరం నియోజకవర్గం నుండి మెజార్టీ దిశగా 34049 ఓట్ల మెజార్టీతో గెలవడంతో జనసైనికులలో కొత్త ఉత్సాహం పెరిగిందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. జనసేన 21 ఎమ్మెల్యే సీట్లు రెండు ఎంపీ సీట్లు గెలవడంపై రాష్ట్రవ్యాప్తంగా యువత ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్,బత్తుల బలరామకృష్ణ ప్రజలను మోసం చేసేవారు కాదని ఉద్యోగులకు,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తారని అన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షం లేనటువంటి బాధ్యతను ప్రజలు కూటమికి అప్పగించారని రాష్ట్ర ప్రజల అభివృద్ధి కూటముతోనే సాధ్యమవుతుందని అలాగే రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి బత్తుల బలరామకృష్ణతోనే సాధ్యమవుతుందని అన్నారు. బత్తుల బలరామకృష్ణ డబ్బు కోసం,పేరు కోసం రాజకీయాల్లోకి రాలేదని నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే రాజకీయాలకు వచ్చారని అన్నారు. బలరామకృష్ణ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని నిలబెట్టుకుంటారని అన్నారు. రాజానగరం నియోజకవర్గం నుండి విజయాన్ని సాధించిన బత్తుల బలరామకృష్ణకు చిన్నకొండేపూడి గ్రామ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని వరదా చిన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పప్పుల సురేష్, చిక్కిరెడ్డి ప్రభాకర్ రావు,వెంకన్న బాబు,మేడిశెట్టి బాల, కోనే శ్రీనివాస్,మల్లిరెడ్డి రమణ,మద్దిరెడ్డి సూరిబాబు,కాండ్రు శేఖర్,బుల్లియ్య,సంగిశెట్టి శీను తదితర కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికలు 20,24 ప్రక్రియ స్వేచ్ఛాయుతంగా
## ప్రశాంతవాతావరణంలో సజావుగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి
## ధన్యవాదాలు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:**
మార్చి 16 వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి జూన్ 6 వ తేదీ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు , సిబ్బంది తమకు కేటాయిం చిన విధులను జవాబుదారితనంతో బాధ్యతగా చిత్తశుద్ధితో చేపట్టి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. కోనసీమ జిల్లాలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కు ముందు రోజు నుండే ఎన్నికల పోలింగ్ సామగ్రిని తరలించడం దగ్గర నుంచి పోలింగ్ విజయవంతంగా పూర్తి చేసుకుని లెక్కింపు ప్రక్రియ పూర్త యిన పిదప ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు చేర్చి భద్రపరిచే వరకు రెండు రోజుల పాటు శ్రమించి తమకు అప్పగించిన బాధ్యతలు విజయవంతంగా పూర్తి చేసిన అధికారులు ఉద్యోగులు సిబ్బంది అందరికీ అభినందనలు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ ప్రక్రియను ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణం లో నిర్వహించడానికి నిరంతరాయంగా రేయింబవళ్లు రక్షణ పరంగా కృషి చేసిన జిల్లా పోలీసు సిబ్బందికి, కేంద్ర సాయుధ బలగాలకు ధన్యవాదాలు. ప్రజా స్వామ్య వ్యవస్థలకు మరింత బలం చేకూర్చేలా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు విధి విధానాలను రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ప్రజలకు చేరవే యడంతోపాటుగా, క్షేత్రస్థాయిలో ఎన్నికల సంబంధిత సమస్యలను ప్రసారమాధ్యమాల ద్వారా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుని వచ్చి సకాలంలో సరైన నిర్ణయాలు తీసు కునేలా సహకరించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు. కోనసీమ జిల్లా వాసులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ఎవరి స్థాయిలో వారు కీలకంగా వ్యవహరిం చారు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిని ధులు తమ వంతు సామాజిక బాధ్యత పోషించి జిల్లాలో ఎన్నిక లు ప్రశాంత వాతావరణంలో సజా వుగా నిర్వహించేలా సహకరించినం దులకు ధన్యవాదాలు తెలుపుతూ.మీ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా.

# ఆపదలో ఆపన్న హస్తం అందించిన ఆయుర్వేదం వైద్యు లు జామల్ ఖాన్



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**
మండలం లోని కూల్లపాడు గ్రామానికి చెందిన ఒక ముస్లిం మధ్యతరగతి కుటుంబం లో ని మహిళకు ప్రభుత్వ ఆసపత్రిలో కుటుంబ నియంత్రణ చికిత్సలో జరిగిన తప్పు వలన కడుపులోనే దూది దారాలు వంటివి ఉండిపోవడంతో అనారోగ్యంతో బాధపడింది.అనంతరం ప్రైవేట్ వైద్యశాలలో పరీక్షలు చేయించుకొని ప్రాణాలతో బయటపడింది. విషయం తెలుసుకున్న స్థానికులు వారి పరిస్థితిని గమనించి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ వారికి తెలియజేసారు. విషయాలు తెలుసుకున్న జెకే సి టి ట్రస్ట్ ప్రతినిధి జమాల్ ఖాన్ కోళ్ల పాడు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఐదువేల రూపాయల నగదును అందజేసి ఆర్థికంగా సహాయం చేశారు. ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రిని త్వరలో అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడేసుల ప్రేమ్చంద్, సూఫీ, ఎడవల్లి భాస్కర్, అప్పారావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట నియోజకవర్గ చరిత్రలోనే ఇది రికార్డు స్థాయి మెజారిటీ

## చరిత్ర తిరగరాసిన బండారు, 57580 ఓట్ల మెజారిటీతో గెలుపు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :**

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజారిటీ. టీడీపీ బండారు సత్యానందరావు 57580 ఓట్ల భారీ మెజారిటీతో విజయకేతనం ఎగురవేశారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అత్యధిక మెజార్టీతో బండారు సత్యానందరావు గెలుపొందారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన బండారు సత్యానందరావు కొత్తపేట నియోజకవర్గ చరిత్రలో కనీవినీ ఎరగని మెజారిటీతో విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డిపై 57,580 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే అత్యధిక మంది ఓటర్లు ఉన్న కొత్తపేట నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో 85.18 శాతం పోలింగ్ నమోదైంది.నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 1,25,053 మంది పురుషులు, 1,27,324 మంది మహిళలు, ఆరుగురు థర్డ్ జెండర్ ఓటర్లు వెరసి మొత్తం 2,52,383 ఓటర్లు ఉన్నారు.262 పోలింగ్ స్టేషన్లలో 1,07,762 మంది పురుషులు,1,07,210 మంది మహిళలు, ముగ్గురు థర్డ్ జెండర్ ఓటర్లు వెరసి 2,14,975 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. దీంతో 85.18 శాతం పోలింగ్ నమోదైంది,ఇక్కడ మొత్తం 13 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా ప్రధానంగా టీడీపీ అభ్యర్థి బండారు సత్యానందరావు, వైసీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డిల మధ్య ముఖాముఖి పోటీ జరిగింది. ముందు నుంచి బండారు సత్యానందరావు గెలుపుపై పార్టీ వర్గాలు ధీమాగా ఉన్నాయి.ప్రజానాడి నిజమైంది అయితే ఊహించని రీతిలో మరింత బలాన్ని చేకూరుస్తూ బంపర్ మెజారిటీ రావడంతో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగి పోయారు. 19 రౌండ్ల లెక్కింపులో తొలి రౌండ్ నుంచి బండారు ఆధిపత్యం చూపించారు. ఎప్పుడూ జగ్గిరెడ్డికి మెజారిటీ ఇచ్చే రావులపాలెం మండలంలోనూ బండారు హవా కొనసాగింది. 19 రౌండ్ల లెక్కింపు ముగిసే సరికి సత్యానందరావుకు 1,32,951 ఓట్లు రాగా, సమీప వైసీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డికి 77,098 ఓట్లు వచ్చాయి. దీంతో సత్యానందరావుకు 57,580 ఓట్ల మెజారిటీ లభించింది. కొత్తపేట నియోజకవర్గ చరిత్రలోనే ఇది రికార్డు స్థాయి మెజారిటీ. ఆత్రేయపురం మండలంలో 11,199, రావులపాలెం మండలంలో 9,317, కొత్తపేట మండలంలో 17,527, ఆలమూరు మండలంలో 17,480 ఓట్ల మెజారిటీ వచ్చింది. నియోజకవర్గంలో మొత్తం 57 గ్రామాలు ఉండగా 54 గ్రామాల్లో సత్యానందరావుకు మెజారిటీ రాగా బొబ్బర్లంక, ఊబలంక, జొన్నాడ గ్రామాల్లో మాత్రమే జగ్గిరెడ్డికి మెజారిటీ వచ్చింది.అయినా రికార్డు స్థాయిలో విజయం వరించింది.

# ఎన్నికల సామాగ్రిని సక్రమంగా భద్రపరచాలి

## కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్






**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

2024 సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా వినియోగించిన ఈవీఎం, వీవీ ప్యాట్స్, ఇతర ఎన్నికల సామాగ్రిని సక్రమంగా భద్రపరచాలని అధికారులను కాకినాడ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జె.నివాస్ ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కాకినాడ జిల్లాలో సక్రమంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తికావడంతో అధికారులు ఎన్నికల సామాగ్రిని భద్రపరిచే ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కాకినాడ జేఎన్టీయూలో ఉన్న ఈవీఎంలు, వీవీప్యాట్స్, ఇతర ఎన్నికల సామాగ్రిని ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల సమక్షంలో తరలిస్తున్న ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్, జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. కలెక్టరేట్ పక్కన ఉన్న ఈవీఎం గోదాంలో భద్రపరుస్తున్న ఈవీఎంలు, వీవీప్యాట్ లను, జిల్లా ఖజానా కార్యాలయంలో భద్రపరుస్తున్న ఇతర ఎన్నికల సామాగ్రిని జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తైన అనంతరం ఎన్నికల సామాగ్రిని జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సురక్షితంగా భద్రపరుస్తున్నా మన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికల సామాగ్రి అంతటిని సక్రమంగా భద్రపరచాలి అన్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్ లను కలెక్టరేట్ పక్కన ఉన్న ఈవీఎం గోదాంలో ఆయా నియోజకవర్గాల వారిగా భద్రపరచాలని సూచించారు. అదేవిధంగా ఇతర ఎన్నికల సామాగ్రిని జిల్లా ఖజానా కార్యాలయంలో భద్రపరచాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి డా. డి.తిప్పే నాయక్, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రజాస్వామ్యాన్ని బతికించారు చెడు చేసిన వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారు

## కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**

సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని ప్రజలు కూటమికి సహకరించి ప్రజాస్వామ్యాన్ని బతికించారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, రూరల్ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక వలసపాకల స్వగృహంలో పార్టీ క్యాడర్ తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. టీడీపీకి చారిత్రాత్మక విజయాన్నిచ్చారన్నారు. ఐదేళ్లపాటు ప్రతి ఒక్కరినీ ఇబ్బందులకు గురిచేసిన వైసీపీ ప్రభుత్వాన్ని మట్టికరిపించి కూటమికి విజయం చేకూర్చారన్నారు. ఐదేళ్ల కిందట ప్రజావేదిక కూల్చి విధ్వంసంతో మొదలుపెట్టిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ రోజు ఆ పార్టీకి రాష్ట్రంలో ఆచూకీ లేకుండా చేసిన పరిస్థితిని ప్రజలు కల్పించారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు చాలా ముఖ్యమన్నారు. నాయకుల ప్రవర్తన సరిగా లేకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారన్నదానికి ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రజలు మంచి చేసిన ప్రభుత్వాలకే తోడుగా ఉంటారన్నారు. చెడు చేసిన వైసీపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారన్నారు. జగన్ దోపిడీ పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. వైసీపీ ఓటమికి జగన్ ఆకృత్యాలు, అవినీతి, దోపిడీలే కారణమన్నారు. జగన్ పరిపాలనకు, ప్రతిపక్షానికి కూడా అనర్హుడని ప్రజలు తేల్చారని రూరల్ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేర్కొన్నారు. ఇక కాకినాడ రూరల్ లో పంతం నానాజీ విజయానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పొత్తులో భాగంగా జనసేన, బీజేపీలకు రాష్ట్రంలో 31సీట్లు కేటాయించారని, టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలకనుగుణంగా కాకినాడ రూరల్లో సీనియర్ నాయకుడు నుండి కార్యకర్త వరకు అందరూ కష్టపడ్డామని, రూరల్లో పొత్తు ధర్మానికి కట్టుబడి చేసినట్టు మరెక్కడా చేసి ఉండరని, కొంతమంది వక్రీకరిక్రించినా మేము నిబద్ధతతో పని చేశామన్నారు. మేము పార్టీ మారిపోతున్నమని అనేక వార్తలు రాసినా మేము చలించలేదని ఉమ్మడి సమిష్టి కృషితో 72 వేలు పైచిలుకు మెజార్టీ వచ్చిందన్నారు.ప్రజలు తో మేము ఉన్నాం కాబట్టి ప్రజలు ఈ తీర్పు ఇచ్చారనీ, అత్యధిక మెజార్టీ వచ్చేలా కష్టపడ్డ కార్యకర్తలు మనో భావాలు దెబ్బ తినకుండా రానున్న రోజుల్లో పార్టీ చూస్తోందన్నారు. ఈ గెలుపు ప్రజలదని ఇంతటి ఘనవిజయాన్నిచ్చిన ప్రజల వద్దకు త్వరలోనే వెళ్ళి కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రి వెంకటరాజు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాయన రాంప్రసాద్ నాయకులు కాళ్ళ శ్రీను, యాళ్ల రాజా, పడమటి వీరబాబు, చల్మాజీ, కేశబోయిన ఏడుకొండలు, చిల్లపల్లి గణపతి, చాత్రాతి సాయిబాబా, పిల్లి విజయ్ గోపాల్, పాలిక ఉషారాణి, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి, గుత్తుల లక్ష్మీ, పిల్లి రామకృష్ణ, వాసంశెట్టి అంజిబాబు, పంపన బుజ్జి, మాతా లక్ష్మణ్, గుబ్బల సత్తిబాబు, కొమిరిశెట్టి నరసింగరావు, వీరగని వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్, ఎలగా లోవరాజు, కాకరపల్లి శ్యామ్, కోడి సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం సత్య దేవుడిని దర్శించుకున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**జగ్గంపేట,విశ్వం వాయిస్ న్యూస్ :**

జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఉదయం నుండి జగ్గంపేట మండలం ఇర్రిపాకలో తన స్వగృహంలో అభిమానుల తాకిడితో శుభాకాంక్షలుతో కోలాహలంగా మారింది. ఉదయం స్వగ్రామంలోని ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారిని, భూదేవి శ్రీదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని అక్కడ నుండి భూదేవి శ్రీదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని అక్కడ నుండి కుటుంబ సమేతంగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనం చేసుకున్నారు. తీర్థ ప్రసాద స్వీకరించి వేద పండితుల ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత




**రాజమహేంద్రవరం, విశ్వం బాయ్స్ న్యూస్:**

బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ అధ్వర్యంలో జిల్లా కోర్ట్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిం చారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తో పాటు ఢిల్లీ నుండి వచ్చిన ఎం.సి.పి.సి. సీనియర్ ట్రైనర్స్ వినయ్ కుమార్ గుప్తా మరియు సునీల్ కుమార్ అగ్గర్వాల్ చేతులు మీదుగా మొక్కలు నాటారు. ఈ సంధర్బంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, కాబట్టి అందరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెర్మినెంట్ లోక్ అదాలత్ ఛైర్మన్ ఎ.గాయత్రి దేవి, ఎం.సి.పి.సి. ట్రైనింగ్ కు విచ్చేసిన ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి మరియు కృష్ణ జిల్లాలకు చెందిన 30 మంది న్యాయమూర్తులు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ న్యాయమూర్తి యన్.శ్రీలక్ష్మి, రాజమండ్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.వీరేంద్రనాధ్, జనరల్ సెక్రటరీ పి. రమేష్, జాయింట్ సెక్రటరీ డి.వేంకటేశ్వర రావు, ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# బత్తులను కలిసి అభినందనలు తెలిపిన అనుశ్రీ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



టిడిపి, జనసేన,బిజెపి కూటమి తరఫున రాజానగరం ఎమ్మెల్యేగా విజయం సాధించిన బత్తుల బలరామకృష్ణని జనసేన పార్టీ రాజమం డ్రి సిటీ ఇన్చార్జి అను శ్రీ సత్యనారాయణ ప్రత్యేకంగా కలిసి సాలువాతో మరియు పుష్పగు చ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరాంకృష్ణ అను శ్రీకి మరియు అనుశ్రీ కార్యవర్గానికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి నల్లంశెట్టి వీరబాబు, సిటీ కార్యదర్శులు గుణ్ణం శ్యాంసుందర్, అల్లాటి రాజు, విన్నావాసు,సిటీ సంయుక్త కార్యదర్శి వట్టికుట్టి వేణుగోపాల్ కృష్ణ, మరియు జనసేన నాయకులు ఇంద్ర విజయ్ పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరిని రాజమండ్రి బీజేపీ పార్టీ

## ఆఫీస్‌లో కలసి శుభాకాంక్షలు తెలియ చేసిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ

## సభ్యులు పాలూరి సత్యానందం



**కొత్తపేట,విశ్వం వాయిస్ న్యూస్.**

రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాజమండ్రి పార్లమెంట్ లోకసభ నుండి అత్యధిక మెజార్టీ తో గెలుపొందిన దగ్గుబాటి పురంధేశ్వరి ని రాజమండ్రి బీజేపీ పార్టీ ఆఫీస్ లో కలసి శు భాకాంక్షలు తెలియ చేసిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం,రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ,జిల్లా బీజేపీ కార్యదర్శి గోలకోటి వెంకటేశ్వరరావు,కొత్తపేట నియోజకవర్గ కో కన్వీనర్ కోటిపల్లి దామోదర్,మండల బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ వాయిస్

# నవ్వటమే ఆయన రోగం !



నవ్వటం ఒక భోగం.. నవ్వించటం ఒక యోగం.. నవ్వకపోవటం ఒక రోగం..అని ప్రముఖ కవి అన్నాడు. నవ్వటం ఒక భోగం.. నవ్వించటం ఒక యోగం.. నవ్వకపోవటం ఒక రోగం..అని ప్రముఖ కవి అన్నాడు. కానీ ఆ నవ్వే ఆయన పాలిట శాపంగా మారింది. సంతోషంగా ఉండడం సర్వరోగాలకు మందు అని చెప్పే వైద్యులే ఇప్పుడు ఆయనకు చికిత్సనందిస్తున్నారు. 53 ఏండ్ల హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ఇంట్లో టీవీ చూస్తూ ఒక్కసారిగా కుర్చీలోంచి కింద పడి స్పృహ కోల్పోయాడు. ఇంట్లోవాళ్లు గమనించి స్థానికంగా ఉన్న హాస్పిటల్‌కు తరలించి ప్రథమ చిక్సిత అందించగా ఆయన స్పృహలోకి రాలేదు. అపోలో హాస్పిటల్‌లో మెరుగైన చికిత్స కోసం తరలించారు. రోగిని పరీక్షించిన వైద్యులు అరుదైన నవ్వు ప్రేరిపిత మూర్ఛగా నిర్ధారించారు. మెదడుకు రక్తప్రసరణ తగ్గిపోవటంతో ఇలాంటి సమస్యలు వస్తాయని, జ్ఞాపకశక్తిని కోల్పోయి స్పృహ లేకుండా పడిపోతారని అపోలో వైద్యులు డాక్టర్ సుధీర్ తేల్చారు. మూర్ఛ వచ్చిన విషయం రోగికి అస్సలు గుర్తుకు ఉండదని, ఇలాంటి సమస్యతో బాధపడుతున్న వారికి సకాలంలో వైద్యం అందించేలా చూడాలని సూచించారు. ఇలాంటి నవ్వు ప్రేరేపిత మూర్ఛ వ్యాధి అరుదుగా వస్తుందని వెల్లడించారు.

# ఈ విటమిన్లు అందేలా చూసుకోండి!




ఆరోగ్య పరిరక్షణలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. మహిళలు తమ డైట్‌లో కచ్చితంగా పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మహిళలు వయస్సు పెరిగే కొద్దీ అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. రుతుస్రావం నుంచి ప్రెగ్నెన్సీ, డెలివరీ, మెనోపాజ్ వరకూ ఇలా శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. రక్తహీనత, నీరసం, అలసట, తలనొప్పి, రోగ నిరోధకశక్తి తగ్గటం, ప్రెగ్నెన్సీ సంబంధిత రుగ్మతలు, రొమ్ము క్యాన్సర్, ఆర్థరైటిస్, ఓవేరియన్, పాలీసిస్టోసిస్ వంటి సమస్యలతో ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారు. వయస్సు రీత్యా మహిళలకు శరీరంలో వచ్చే మార్పుల కారణంగా వారికి పలు రకాల విటమిన్లు అవసరమవుతాయి. మగవారితో పోలిస్తే మహిళలకు ప్రత్యేకంగా కొన్ని విటమిన్లు అవసరమవుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

విటమిన్-ఎ : మహిళల ఆరోగ్యానికి విటమిన్‌ఎ కీలకమైంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉండటానికి 'ఎ' విటమిన్ తీసుకోవటం అత్యంత అవసరం. దీనికోసం టమోటా, క్యారెట్, బప్పాయి, గుమ్మడికాయ, పాలకూర, చేపలు, పాలు, గుడ్లు, పుచ్చకాయ వంటివి ప్రతిరోజూ తీసుకుంటుండాలి.

విటమిన్-సి : రోగ నిరోధక శక్తికి పెంపొందించుకోవటానికి తప్పకుండా రోజువారీ డైట్‌లో తీసుకోవాలి. ఇది రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులను నిరోధిస్తుంది. గర్భిణులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్యానికి ఇది ఎంతో అవసరం. ఇది సిట్రస్ ఫ్రూట్స్, బంగాళా దుంపలు, స్ట్రాబెర్రీస్, టమాటో, జామ, ఉసిరి వంటి వాటిలో లభిస్తుంది.

విటమిన్-డి : శరీరంలో కాల్షియం పెరుగుదలకు అవసరమైన 'డి' విటమిన్ మహిళల ఆరోగ్యానికి అత్యంత అవసరం. వయస్సుపైబడే కొద్దీ కీళ్ల అరుగుదల, కీళ్ల నొప్పులు వంటివి రాకుండా ఉండేందుకు విటమిన్-డి తీసుకోవటం అవసరం. ఇంటిపట్టునే ఉండే గృహిణుల్లో ఈ విటమిన్ ఎక్కువగా లోపిస్తుంది. అలాంటివాళ్లు రోజుకు కాసేపు ఎండలో ఉండటం అవసరం.

విటమిన్-బి3 : కణాల పనితీరు, పోషకాలను గ్రహించటంలో, నాడీ వ్యవస్థ పనితీరులో 'బి3' విటమిన్ కీలకం. ఇది ట్యూనా చేపలు, వేరుశెనగలు, పుట్టగొడుగులు, గోధుమలు, పాలు, గుడ్లు, బీన్స్ వంటి వాటిలో ఉంటుంది.

విటమిన్-బి6 : హార్మోన్ల ఉత్పత్తికి, మెదడు ఆరోగ్యానికి, రక్తహీనత వంటి సమస్యలను నివారించటానికి విటమిన్-బి6 అవసరం. దీనికోసం డ్రైఫ్రూట్స్, నట్స్, ఎగ్స్, ముడి ధాన్యాలు, బీన్స్, అరటిపండ్లు, మాంసం, ఓట్లు వంటివి తీసుకోవాలి.

విటమిన్-బి9 : ముఖ్యమైన విటమిన్లలో 'బి9ః(ఫోలిక్ యాసిడ్) కూడా ఒకటి. ఇది గర్భిణుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది ఆకుకూరలు, బీన్స్, పప్పు ధాన్యాలు, అరటిపండ్లు, చేపల్లో ఎక్కువగా ఉంటుంది.

విటమిన్-బి12 : మహిళల్లో రక్తహీనత తగ్గటానికి విటమిన్-బి 12 తీసుకోవడం అవసరం. ఇది రక్త కణాలు ఏర్పడటానికి, మెటబాలిజం రేటును పెంచటానికి ఉపయోగపడుతుంది. ఇది చేపలు, పాలు, గుడ్డు, మాంసం, పెరుగు వంటి పదార్థాల్లో అధికం.

# ఊబకాయం?



ప్రపంచంలో అధిక బరువు, ఊబకాయంతో పిల్లలతో సహా చాలా మంది పెద్దవారు కూడా బాధ పడుతున్నారు. శరీరంలో అధిక స్థాయిలో కొవ్వు పదార్థం నిల్వ ఉండే పరిస్థితి అధిక బరువుకు కారణం అవుతుంది. ఆరోగ్యకరమైన బరువు కోసం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. ఆహారాన్ని మితంగా తినాలని దీనర్థం. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు, కొవ్వు రహిత లేదా తక్కువ కొవ్వు పాలు, పాల ఉత్పత్తులు ఆహార పదార్థాలు తీసుకోవాలి. శుద్ధి చేసిన ధాన్యాలు, స్వీట్లు, బంగాళదుంపలు, రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసం, చక్కెర పానీయాలు వాడకూడదు. జంక్ ఫుడ్లకు దూరంగా ఉండాలి. శుద్ధి చేసిన తెల్ల చక్కెర, మైదా, అధిక ఫ్రక్టోజ్ కార్న్ సిరప్, సంతృప్త కొవ్వుతో తయారు చేయబడిన అత్యంత ప్రాసెస్ చేయబడిన ఆహారాన్ని తినకూడదు. చిన్న ప్లేట్లలో ఆహారాన్ని తినడం వలన బరువు తగ్గవచ్చు. గర్భధారణ సమయంలో పెరిగిన బరువును తగ్గించుకోడానికి పుట్టిన పిల్లలకు 24 నెలల వరకు తల్లి పాలు ఇవ్వాలి. ప్రతి రోజూ తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒకే దగ్గర కూర్చొని టి.వి, సెల్‌ఫోన్ చూడడం తగ్గించాలి. సరైన వేళకు ఆహారం తీసుకొని, తగినంత నిద్ర పోయి ఒత్తిడి తగ్గించుకోవాలి. బాల్య స్థూలకాయం మీద దృష్టిపెట్టాలి. కారణం బాల్య స్థూలకాయం యుక్తవయస్సు వరకు కొనసాగే అవకాశం ఉంది. దీని వల్ల వ్యక్తికి మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. రోజూ తప్పకుండా వ్యాయామం చేయాలి. ఆహారపు అలవాట్లను మెరుగు పరచడం, శారీరక శ్రమను పెంచడం లాంటివి ఊబకాయం రాకుండా చేస్తాయి. ఊబకాయం, అధిక బరువులకు చికిత్స చేయడం కష్టం. కాబట్టి నివారణ చాలా ముఖ్యం.


# తినే ముందు ద్రాక్షని ఎలా కడుగుతున్నారు?



ఇప్పుడు మార్కెట్‌లో ఎక్కడ చూసినా ద్రాక్షనే కనిపిస్తుంది. ఈ సీజన్‌లో నీటి శాతం ఎక్కువగా ఉండే ద్రాక్షని తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. కొంతమంది ద్రాక్షను చూడగానే.. వాటిని నీటితో శుభ్రం చేయకుండానే తినేస్తారు. ఇలా తినడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ద్రాక్షను మామూలు నీటితో కడిగిన తర్వాత తిన్నా ప్రమాదమేనని న్యూట్రీషియన్లు చెబుతున్నారు. సాధారణ నీటితో వీటిని కడిగితే వాటిపై ఉండే బ్యాక్టీరియా తొలగిపోదని వైద్యులు చెబుతున్నారు. వెనిగర్, బేకింగ్ సోడా కలిపిన నీటిలో పావు గంట సేపు ద్రాక్షని నానబెట్టాలి. ఆ తర్వాత మళ్లీ నాలుగైదుసార్లు నీటితో కడగాలి. ఆపై వీటిని టిష్యూ పేపర్స్‌పై కానీ లేదా.. మెత్తటి వస్త్రంపై వేసి బాగా ఆరనివ్వాలి. ఆపై మీరు వీటిని గాలి చొరబడే ప్రదేశంలోనైనా ఉంచుకోవచ్చు. లేదా మీ అవసరాలకు తగ్గట్టుగా ఎయిర్‌టైట్ కంటైనర్‌లో పెట్టి ఫ్రిజ్‌లో పెట్టుకుంటే కొద్దిరోజులు తాజాగా ఉంటాయి. వీటి రుచిలో కూడా ఎటువంటి తేడా ఉండదు. ఇలా శుభ్రం చేసిన ద్రాక్షను తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

### ఉద్యోగుల జీతాలు పెరగలేదుకానీ..

# సీఈవో శాలరీలు మోత మోగాయి



కరోనా తర్వాత.. గత ఏడాదిగా రంగం ఏదైనా.. ఉద్యోగుల జీతాల్లో పెరుగుదల విషయంలో ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాంద్యం పేరుతో.. సంస్థలు చాలా వరకు జీతాల పెంపు విషయంలో ఉదారంగా వ్యవహరించటం మానేసి చాలా కాలమే అయ్యింది. దీనికి తోడు ఎప్పుడు ఉంటుందో? ఎప్పుడు పోతుందో తెలీని జాబ్ విషయంలో విపరీతమైన టెన్షన్ నెలకొన్న పరిస్థితి. ఇదంతా ఒక ఎత్తు అయితే.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సీఈవోలకు మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటోంది. ఇదే విషయాన్ని తాజా అధ్యయనం స్పష్టం చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఎస్ అండ్ పీ 500 కంపెనీలను నడిపిస్తున్న సీఈవో (కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) వేతనాలు పెరిగిన వైనం చూస్తే.. ఆసూయ చెందాల్సిందే. భారీగా ఉండే వారి శాలరీలకు ఏడాది వ్యవధిలో పెరిగిన శాతం కూడా ఎక్కువనే చెప్పాలి. గత ఏడాది సుమారు 13 శాతం పెరుగుదల వారి జీతాల్లో చోటు చేసుకుంది. అంతేకాదు.. సీఈవోల సగటు వేతన ప్యాకేజీ సుమారు రూ.135 కోట్లకు చేరినట్లుగా చెబుతున్నారు. ది అసోసియేటెడ్ ప్రెస్ - ఏపీ గణాంకాల ప్రకారం చూస్తే.. ప్రైవేటు కంపెనీల్లో కార్మికుల జీతాల్లో 4.1 శాతం పెరుగుదల మాత్రమే ఉండగా.. కంపెనీల్లోని టాప్ పొజిషన్ లో ఉండే సీఈవోల శాలరీలో మాత్రం పెరుగుదల కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. అమెరికా కేంద్రంగా కార్యకలాపాల్ని సాగించే బహుళజాతి సంస్థ బ్రాడ్ కామ్ సీఈవో హాక్ టాన్ వేతన ప్యాకేజీ గురించి విన్నంతనే ఆసూయ పుట్టేలా ఉండటం ఖాయం. ఆయనకు రూ.1345 కోట్ల వేతన ప్యాకేజీలో టాప్ లో నిలిచారు. డాలర్లలో చూస్తే ఆయన ప్యాకేజీ 162 మిలియన్ డాలర్లుగా ఉంటే.. 160.5 మిలియన్ డాలర్ల మొత్తాన్ని స్టాక్ రూపంలో ఇస్తున్నారు.

# ఘోస్ట్ జాబ్స్ అంటే తెలుసా?




ప్రపంచ వ్యాప్తంగా ఒక వైపు లే ఆఫ్స్ అంటూ ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ అవిరామంగా సాగుతోంది. ఇంకో వైపు ఆర్టిఫిషియల్ ఇంటెల్జిన్స్ (ఏఐ) వల్ల భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలు పోయే అవకాశం పుష్కలంగా ఉందని చెబుతున్నారు. అసలు కొన్ని డిపార్ట్ మెంటలలో ఉద్యోగుల అవసరమే ఉండదని చెబుతున్నారు. దీంతో.. జాబ్ మార్కెట్ లో పరిస్థితులు రోజు రోజుకీ కఠినతరమైపోతున్నాయి. ఈ సమయంలో జాబ్ మార్కెట్ లో ఒక కొత్త ట్రెండ్ మొదలైంది. అదే "ఘోస్ట్ జాబ్స్"! అవును... ఉద్యోగులకు ఉన్న కష్టాలు చాలవన్నట్లుగా ప్రపంచ జాబ్ మార్కెట్ లోకి తాజాగా ఒక కొత్త ట్రెండ్ పుట్టుకొచ్చింది. దీని పేరు ఘోస్ట్ జాబ్స్. ఈ ట్రెండ్ గురించి క్లుప్తంగా చెప్పాలంటే... ఒక టెక్ కంపెనీ సంబంధిత విభాగాల్లో పనిచేసేందుకు ఉద్యోగులు కవాలని.. సదరూ కంపెనీ హైరింగ్ కేటగిరీలో నోటిఫికేషన్ ఇస్తుంది.. ఓపెన్ ఆప్షన్ ఉంచుతుంది. దీంతో... అభ్యర్థులు తమకు కావాల్సిన జాబ్స్ కోసం అప్లై చేస్తుంటారు. అయితే ఇలా ఆయా ఉద్యోగాలకు అప్లై చేసుకుని రోజులు, వారాలు, నెలలు గడుస్తున్నా ఇంటర్వ్యూ కాల్ మాత్రం రాదు. మరోపక్క కంపెనీ వెబ్ సైట్ లోని హైరింగ్ కేటగిరిలో మాత్రం ఉద్యోగులు కావాలనే ఓపెన్ ఆప్షన్ మాత్రం అలానే ఉంటుంది. ప్రస్తుతం ఈ ట్రెండ్ నే ఫాలో అవుతున్నాయి పలు కంపెనీలు! దీన్నే ఘోస్ట్ జాబ్స్ అని పిలుస్తున్నారు. థ్రెడ్ యూజర్, హెచ్.ఆర్. విభాగంలో పనిచేసే మౌరీన్ క్లాఫ్ అనే మహిళా ఉద్యోగి జాబ్ మార్కెట్ లోని ఈ కొత్త ట్రెండ్ గురించి షేర్ చేశారు! ఈ విషయలపై స్పందించిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్... భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడం వల్ల పలు కంపెనీలు ఇలా ఘోస్ట్ జాబ్స్ లో ఉద్యోగుల్ని నియమించుకోవడానికి ఒక కారణం అని తెలిపింది.

## బిజినెస్ వాయిస్

### ఫైనాన్స్ రంగంలోకి

# అదానీ ఎంట్రీ




వ్యాపారం చేసే వేళలో కొందరు కొన్ని వ్యాపారాల్లో మాత్రమే తమ సత్తా చాటుతుంటారు. వ్యక్తులు మాత్రమే కాదు కొన్ని కంపెనీలు సైతం ఇదే పరిస్థితి. దాదాపు చాలా కంపెనీలు తమదైన కొన్ని రంగాలకే పరిమితం అవుతుంటారు. టాటా.. రిలయన్స్ లాంటి సంస్థలు అందుకు మినహాయింపు. వారికి మించినట్లుగా వ్యవహరించే వ్యాపార దిగ్గజం మరొకరు ఉన్నారు. అదే.. అదానీ గ్రూప్. గౌతమ్ అదానీ సారథ్యంలో నడుస్తున్న అదానీ గ్రూప్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తాము ఒకసారి డిసైడ్ అయితే.. ఇక అంతే అన్నట్లుగా వారి తీరు ఉంటుంది. వారి పయనం సైతం మిగిలిన వారికి భిన్నంగా ఉంటుంది. ఇప్పటికే చేస్తున్న వ్యాపారాలకు తోడుగా తాజాగా మరో కొత్త వ్యాపార రంగంలోకి వారు అడుగు పెట్టారు. తాజాగా ఆర్థిక రంగంలోకి తాను ఎంట్రీ ఇస్తున్న విషయాన్ని అదానీ గ్రూప్ వెల్లడించింది. ప్రఖ్యాత బ్యాంకింగ్ సంస్థ ఐసీఐసీఐతో కలిసి కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును అదీనీ సంస్థ ఆవిష్కరించింది. గ్రూప్ నకు చెందిన అదానీ వన్ యాప్ వినియోగదారులు ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకోవటానికి.. విమాన స్థితిని తెలుసుకోవటానికి.. ఎయిర్ పోర్టుల్లోని లాంజ్ లోకి ప్రవేశించేందుకు.. కొన్ని తరహా షాపింగ్ నకు.. క్యాబ్.. పార్కింగ్ లాంటి సదుపాయాలకు వినియోగించుకోవటానికి వీలుగా ఈ కార్డుల్ని వినియోగించుకోవచ్చు. ఐసీఐసీఐ బ్యాంక్ తో పాటు వీసాతో కలిసి ఎయిర్ పోర్టు ఆధారిత ప్రయోజనాల్ని పొందేందుకు వీలుగా తొలిసారి కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును అదానీ విడుదల చేసింది. దేశ డిజిటల్ ప్రయాణంలో భాగంగా తన వంతుగా అదానీ గ్రూప్ అదానీ వన్ యాప్ ను విడుదల చేసింది. ఈ యాప్ ద్వారా చెల్లింపులు జరిపే వీలుంది. అదానీ క్రెడిట్ కార్డు విషయానికి వస్తే.. అదానీ వన్ ఐసీఐసీఐ బ్యాండ్ సిగ్నేచర్ క్రెడిట్ కార్డు వార్షిక రుసుము రూ.5వేలుకాగా.. దాన్ని తీసుకున్న వారికి రూ.9వేల వరకు ప్రయోజనాలు లభించనున్నాయి.

# ఐఐటీ చదివినా నిరుద్యోగం తప్పలేదు !




చదువు విజ్ఞానం కోసమే .. ఉద్యోగం కోసం కాదు అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ప్రస్తుత సమాజంలో ఎక్కువ మంది ఐటీ జాబ్, ఐదంకెల జీతం అని మైండ్ లో బ్లైండ్ గా ఫిక్సవుతున్నారు. అందుకే మిగతా రంగాలలో సరైన నిపుణులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విదేశాలలో ఎలాంటి పని అయినా చేయడానికి సిద్దపడే మన వాళ్లు ఇక్కడ మాత్రం తాము అనుకున్న పనిమాత్రమే చేస్తామని చెబుతున్నారు. అయితే దేశంలో అత్యుత్తమ విద్యాసంస్థలు ఐఐటీలలో చదివినా ఉద్యోగాలు రావడం లేదని వెల్లడయింది. ఐఐటీలో సీటు రావడాన్నే ఉద్యోగం వచ్చినట్లుగా భావిస్తారు. ఏటా 3.50 లక్షల మంది విద్యార్థులు ఇందులో సీటు కోసం పోటీ పడుతున్నారు. మొదట ఖరగ్ పూర్, ముంబై, చెన్నై, కాన్పూర్, ఢిల్లీ, గౌహతి, రూర్కీ ఐఐటీలు వరసగా ఏర్పాటు చేశారు. 2008లో హైదరాబాద్, రాజస్తాన్, భువనేశ్వర్, పాట్నా, గాంధీనగర్, పంజాబ్ లలో కొత్త ఐఐటీలు ఏర్పరచబడ్డాయి. 2009లో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం మండిలో, ఇండోర్ లో మరో రెండు కొత్త ఐఐటీలు స్థాపించారు. 2012 లో వారాణసి లోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలకి ఐఐటీ హోదా కల్పించారు. ఇంతటి ప్రతిష్టాత్మక సంస్థలలో చదివిన వారికి ప్రస్తుతం ప్లేస్ మెంట్స్ లభించడం లేదు. ధీరజ్ సింగ్ అనే ఐఐటీ కాన్పూర్ పూర్వ విద్యార్థి సమాచార హక్కు చట్టం కింద వివరాలు సేకరించాడు. దేశవ్యాప్తంగా ఉన్న 23 ఐఐటీలు ప్లేస్ మెంట్ల సంక్షోభం ఎదుర్కొంటున్నాయి. ఈ ఏడాది మొత్తం 23 ఐఐటీలలో కలిపి 8,100 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించలేదు. 2024లో ప్లేస్ మెంట్ల కోసం 21,500 మంది ఐఐటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 13,410 మందికి ఉద్యోగాలు లభించాయి. మిగిలిన 38 శాతం మందికి ఎలాంటి ప్లేస్ మెంట్స్ లభించలేదు. 2022లో 3,400 మంది ఐఐటీ గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలు లభించలేదు. పాత 9 ఐఐటీలతో కలిపి 16,400 మంది ప్లేస్ మెంట్ల కోసం ఈ ఏడాది దరఖాస్తు చేసుకోగా వారిలో ఇంకా 6,050 మంది అంటే 37 శాతం మంది ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారు.

# 'చెప్పి' మరీ.. పంపిస్తున్నారు!




ఇదేదో పెళ్లికో.. పేరంటానికో కాదు.. ఇంటికి! అవును.. "మీరు ఇక దయచేయొచ్చు.. వచ్చే నెల నుంచి మీ సేవలు మాకు అవసరం లేదు!"- అని చెప్పి మరీ ఉద్యోగాలు పీకేసి ఇంటికి పంపించేస్తున్నారు. అది కూడా .. ప్రపంచ వ్యాప్తంగా మంచి లాబాల్లోనే ఉన్న గూగుల్ లోనే కావడం గమనార్హం. దీనికి కారణాలు మాత్రం సంస్త చెప్పడం లేదు. అయితే.. ఇలా తొలగిస్తున్నవారి వేతనాలు.. మాత్రం రూ.4 నుంచి 12 లక్షల మధ్య(నెలకు) ఉన్నాయి. దీంతో వారు ఒక్కసారిగా కుంగిపోతున్నారు. ఈఎంఐలు, ఇంటి అద్దెలు, ఆరోగ్య బీమాలు, కారు కిస్తీలు వంటివి వారికి భారంగా మారుతున్నాయి. అయితే.. సంస్థ ఇక్కడ ఒక చిన్న వెసులు బాటు కల్పించింది. నాలుగో వంతు వేతనానికి.. ఇదే సంస్థలో వేరే విభాగంలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. అందులోనూ నియామకం ఖాయం కాదని స్పష్టం చేసింది. ఇక, ప్రస్తుతం గూగుల్‌కు లాభాలు వస్తున్నా... అంతర్జాతీయంగా ఎదురవుతున్న కొన్ని సమస్యలు.. ప్రభుత్వాల నుంచి వస్తున్న వత్తిళ్ల కారణంగా నిఘా కోసమే ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తోందని గత వారం ఇచ్చిన ప్రకటనలో గూగుల్ పేర్కొంది. ప్రస్తుతం గూగుల్ రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ విభాగాల్లో ఎక్కువ మంది ఉన్నారని సంస్థ చెబుతోంది. ఎన్నికలు.. యుద్ధాలు, చమురు ధరల పెరుగుదల కారణంగా.. ఫైనాన్స్, రియల్ ఎస్టేట్ వంటివి ఒకింత నష్టాల్లో ఉన్నాయని చెబుతున్నారు.



సినీ వాయిస్ CINEMA

## వర్మపై కూటమి అభిమానులు ఎటాకింగ్!


సంచలనాల రాంగోపాల్ వర్మ శైలి గురించి తెలిసిందే. తాను ఏది అనుకుంటే? అది సినిమా ద్వారా చెప్పేసేవారు. వాస్తవ సంఘటనలు ఆధారంగా ఎన్నో సినిమాలు చేసారు. ఎన్నో బయోపిక్ ల్ని తెరకెక్కించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ లను సైతం ఉద్దేశించి కూడా సినిమాలు చేసారు. ఇక వ్యక్తిగతంగా ఆ ముగ్గుర్ని ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా వర్మ చేసిన పోస్టులు సైతం అంతే ఆసక్తికరం. అవి వివాదం అవ్వడం..వాటిపై ఆ ముగ్గురు తరుపున మరొకరు కౌంటర్ వేయడం జరిగింది. అలాగే ఆ ముగ్గురు ఫోటోల్ని సైతం మార్ఫింగ్ చేసిన వీడియోల్ని కూడా పోస్ట్ చేసేవారు. వైకాపా అధికారంలో ఉన్నా..లేకపోయినా వర్మ ఈ పని నిరంతరం చేస్తూనే ఉండేవారు. మరి ఇవన్నీ లోకేష్ రెడ్ బుక్ లో నోట్ అయ్యాయా? లేదా? అన్నది తెలియాల్సిన అంశం. ఇప్పుడు ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చింది. మరి లోకేష్ ప్రచార సమయంలో తమని ఇబ్బంది పెట్టిన వాళ్లను ఎవ్వర్నీ వదిలిపెట్టమని..అందరికీ బధులిచ్చి తీరుతామని కాస్త గట్టిగానే వార్నింగ్ ఇచ్చారు. గెలిచిన తర్వాత కూడా ఇదే మాటని మరోసారి ఉద్ఘాటించారు.అయితే అంతకు ముందు వర్మ సోషల్ మీడియాలో త్రిముఖ పోరును ఎదుర్కంటున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు, చంద్రబాబు నాయుడు అభిమానులు..లోకేష్ అభిమానులు అంతా కలిసి సోషల్ మీడియాలో ఎటాకింగ్ దిగారు. ఇంతకాలం ఏం చేసినా చెల్లినా ఇక చెల్లవ్ అంటూ ముగ్గురు ఉద్దండుల అభిమానులు వర్మని టార్గెట్ చేసి ట్రోల్ చేస్తున్నారు. ఇష్టానుసారం దూషణలతో వర్మ పైకి వెళ్తున్నారు. మరి వర్మ వీటికి ఏ విధంగా బధులిస్తారు? అన్నది చూడాలి. ఇలాంటి ఎటాక్ లు వర్మకి కొత్తేం కాదు. పవన్ కళ్యాణ్ అభిమానులు లక్షల మంది దాడి చేసినా నిలువరించిన సందర్భాలెన్నో. వర్మ ఆఫీస్ ముందు అభిమానులు ఆందోళనలు చేసిన సందర్భాలెన్నో. ఇప్పుడు పవన్ అభిమానులకు తోడుగా టీడీపీ బ్యాచ్ కూడా తోడవ్వడంతో ఎటాకింగ్ మరింత స్ట్రాంగ్ గా కనిపిస్తుంది. మరి వర్మ వీటీకి ఎలాంటి ముగింపు పలుకుతారో చూడాలి. అలాగే గెలిచిన సంధ్భంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ లకు ప్రత్యేకంగా తన తరుపున విషెస్ తెలియజేసిన సంగతి తెలిసిందే.



## మత్తెక్కిస్తున్న మానుషి

తక్కువ సమయంలో హీరోయిన్ గా కూడా ఎక్కువ సినిమాలు చేసింది. 67వ ప్రపంచ సుందరి 2017 కిరీటం ను దక్కించుకున్న ముద్దుగుమ్మ మానుషి చిల్లర్. ఈ అమ్మడు హరియాణాలో పుట్టింది. వైద్య విద్యను అభ్యసిస్తూ ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొంది. తక్కువ సమయంలో హీరోయిన్ గా కూడా ఎక్కువ సినిమాలు చేసింది. ఈ అమ్మడు మోడలింగ్ లో కూడా దూసుకు పోతుంది. ఈ మధ్య కాలంలో ఈమె నుంచి వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోకున్నా కూడా మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. అందుకు కారణం సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలు అనడంలో సందేహం లేదు. తల్లి తండ్రి ఇద్దరూ డాక్టర్లు అయినా కూడా మానుషి చిల్లర్ మోడలింగ్ మరియు నటనపై ఆసక్తితో మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొంది. అందంతో పాటు మంచి ప్రతిభ ఉన్న ముద్దుగుమ్మ అంటూ పేరు దక్కించుకోవడం మాత్రమే కాకుండా కిరీటం ను కూడా సొంతం చేసుకుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లీ వేజ్ షో తో పాటు కవ్వించే విధంగా చూస్తూ ఉన్న ఈ అమ్మడికి నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. అందాల ముద్దుగుమ్మ మానుషి అందానికి ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే అని మరోసారి నిరూపితం అయ్యింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ లో ఒకటి రెండు సినిమాల్లో నటిస్తుంది. మరి కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ముందు ముందు బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ జాబితాలో ఈ అమ్మడు నిలవడం ఖాయం అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు.

## హెబ్బా 'ధూంధాం' పెళ్లి పాట




కుమారి 21 ఎఫ్ మూవీతో బ్యూటీ హెబ్బా పటేల్ ఎలాంటి క్రేజ్ సంపాదించుకుందో అందరికీ తెలిసిందే. అంతకు ముందు ఓ సినిమాలో యాక్ట్ చేసినా.. ఈ చిత్రంతో ఫుల్ ఫాలోయింగ్ దక్కించుకుంది. కానీ ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించినా.. కుమారి 21 ఎఫ్ రేంజ్ హిట్ అందుకోలేకపోయింది. ఈడోరకం ఆడోరకం, ఎక్కడికి పోతావు చిన్నవాడా సహా వివిధ సినిమాల్లో నటించినా.. బాక్సాఫీస్ వద్ద మెప్పించలేకపోయింది. ఇప్పుడు హెబ్బ.. తెలుగులో గట్టి బ్యాక్ ఇవ్వాలని ట్రై చేస్తోంది. వరుస అవకాశాలు దక్కించుకోవాలని చూస్తోంది. ప్రస్తుతం ధూంధాం చిత్రంలో నటిస్తోంది. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో యంగ్ హీరో చేతన్ కృష్ణకు జోడీగా యాక్ట్ చేస్తోంది. సాయి కిషోర్ మచ్చా దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ లో హెబ్బా పటేల్ ట్రెడిషనల్ గా కనిపించింది. ఇటీవల ఈ మూవీ షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. త్వరలోనే గ్రాండ్ గా థియేటర్లో విడుదల కానుంది. దీంతో మేకర్స్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. అందులో భాగంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ మల్లెపూల టాక్సీని ఈరోజు రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేశారు. ప్రోమో కూడా రిలీజ్ చేశారు.


## ఇద్దరు ఎమ్మెల్యేలు మల్టీస్టారర్ ప్లాన్ చేస్తే!



టీడీపీ-జనసేన మధ్య స్నేహం కుదిరిన నాటి నుంచి పవన్ కళ్యాణ్- బాలకృష్ణ ఎంత క్లోజ్ గా ఉంటున్నారో తెలిసిం దే. టీడీపీ-జనసేన మధ్య స్నేహం కుదిరిన నాటి నుంచి పవన్ కళ్యాణ్-బాలకృష్ణ ఎంత క్లోజ్ గా ఉంటున్నారో తెలిసిం దే. తొలిసారి ఇద్దరు అన్ స్టాపబుల్ షోలో కనిపించారు. అందులో బాలయ్య సరదాగా ప్రశ్నలు వేస్తుంటే? పవన్ అంతే సరదాగా జవాబులిచ్చారు. అప్పటి వరకూ ఆ కలయికను ఏ వేదికపై చూడలేదు. ఇది తొలిసారి చూసి మెగా-నందమూరి అభిమానులు ఎంతో మురిసిపోయారు. ఆ తర్వాత రాజకీయాల్లో కూటమి ఏర్పడిన తర్వాత ఏకంగా పబ్లిక్ మీటింగ్ లో ఇద్దరు భుజాలపై చేతులు వేసుకుని ఒకరి పార్టీ కండువా..మరొకరు పట్టుకుని మా ప్రయాణం కలిసే అంటే అభిమానులకు, కార్తకార్తలకు అభివాదం చేసారు. ఇది చూసి అభిమానులు ఇంకా మురిసిపోయారు. ఇప్పుడు ఇద్దరు ఎమ్మెల్యేలు అయ్యారు. పవన్ కళ్యాణ్ తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలోకి అడుగుపెడుతున్నారు. బాలకృష్ణ మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసారు. హ్యాట్రిక్ స్టార్గా ఆయన కూడా అసెంబ్లీలోకి మళ్లీ అడుతు పెడుతున్నారు. పార్టీలో ఇద్దరు కూడా కీలకంగా ఉండటంతో వారిని మంత్రి పదవులతో అలంకరిస్తే ఇంకా బాగుంటుందని అభిమానులు భావిస్తున్నారు. కానీ ఎవర్నీ మంత్రుల్ని చేయాలి? అన్నది చంద్రబాబు నాయుడు చేతుల్లో ఉంది. అది వేరే సంగతి. అయితే అసెంబ్లీ లో ఇరువురు అడుగుపెడుతున్న వేళ్ల సమావేశం మరింత ఆసక్తికరంగా ఉంటుందని తెలుస్తోంది. ఓవైపు బాలయ్య..మరోవైపు పవన్ కళ్యాణ్ మాట్లాడుతుంటే చూడాలని అభిమానులు అంతే ఆశపడుతున్నారు.

క్రీడా వాయిస్

## సెమీస్‌కు స్వైటెక్, గాఫ్



**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ సెమీఫైనల్లోకి టాప్ సీడ్ ఇగా స్వైటెక్, అమెరికా సంచలనం కోకా గాఫ్ ప్రవేశించారు. క్వార్టర్‌ఫైనల్లో స్వైటెక్ 6-0, 6-2తో సునా యాసంగా వోంద్రుసోవా (చెక్)ను చిత్తుగా ఓడించి సెమీస్‌కు చేరింది. మరో క్వార్టర్స్‌లో అమెరికా సంచలనం గాఫ్ సృష్టించింది. క్వార్టర్‌ఫైనల్లో అన్స్ జబీర్‌పై తొలి సెట్‌లో ఓడినా.. ఆ తర్వాత రెండు సెట్లలో విజయం సాధించి సెమీస్‌కు చేరింది. మంగళవారం జరిగిన క్వార్టర్స్‌లో 3వ సీడ్ గాఫ్ 4-6, 6-2, 6-3తో అన్స్ జబీర్(ట్యునీషియా)పై విజయం సాధించింది. గత ఏడాది యుఎస్ ఓపెన్ టైటిల్ నెగ్గి తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను కైవసం చేసుకున్న గాఫ్ అదే జోరుకు ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లోనూ చూపింది. దీంతో వరుసగా రెండో ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ సెమీస్‌కు చేరింది. గురువారం జరిగే సెమీస్‌లో టాప్‌సీడ్ ఇగా స్వైటెక్(పోలండ్)తో తలపడనుంది.

**సెమీస్‌కు సిన్నర్ :** ఇక పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లోకి 2వ సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్ ప్రవేశించాడు. మంగళవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో సిన్నర్ 6-2, 6-4, 7-6(7-3)తో 10వ సీడ్, డిమిట్రోవ్(బల్గేరియా)ను చిత్తుచేశాడు. తొలిరెండు సెట్‌లను సునాయాసంగా నెగ్గిన సిన్నర్‌కు మూడోసెట్‌లో అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. అయినా సిన్నర్ తన అనుభవాన్నంతా రంగరించి ఈ మ్యాచ్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక క్వార్టర్‌ఫైనల్లోకి 4వ సీడ్, జర్మనీకి చెందిన ఆండీ జ్వెరేవ్ ప్రవేశించాడు. ఐదుసెట్ల హోరాహోరీ పోరులో జ్వెరేవ్ 13వ సీడ్ రూనె(డెన్మార్క్)ను ఓడించాడు. హోరాహోరీగా సాగిన ప్రి క్వార్టర్స్ పోటీలో జ్వెరేవ్ 4-6, 6-1, 5-7, 7-6(7-4), 6-2తో రూనేను ఓడించాడు. క్వార్టర్‌ఫైనల్లో జ్వెరేవ్ 11వ సీడ్ డి-మినర్(ఆస్ట్రేలియా)తో తలపడనున్నాడు.

## టీమిండియా టి20 వరల్డ్ కప్ వేట షురూ



ఓపెనింగ్, తుది జట్టులో ఆశ్చర్యం టి20లు ఎంత ధనాధన్ అయినప్పటికీ.. జట్టులో ఒక బ్యాటర్ టెక్నికల్ గా సౌండ్ అయి ఉండాలి. ఎప్పుడో 2007లో తొలి టి20 ప్రపంచ కప్ గెలిచింది టీమిండియా. అప్పటినుంచి అనేక ప్రయత్నాలు.. సొంతగడ్డపై.. విదేశాల్లో పలుసార్లు చివరి మెట్టుపైనో, సెమీ ఫైనల్స్ లోనో పరాజయం. ఇప్పుడు మళ్లీ ప్రపంచ కప్ వచ్చేసింది. బుధవారమే భారత జర్నీ షురూ. మరి ఈసారైనా కప్ కల నెరవేరుతుందా? ఆ ఇద్దరితో ఓపెనింగ్.. టి20లు ఎంత ధనాధన్ అయినప్పటికీ.. జట్టులో ఒక బ్యాటర్ టెక్నికల్ గా సౌండ్ అయి ఉండాలి. భారత జట్టులో అలాంటివాడే విరాట్ కోహ్లి. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ గురించి చెప్పేదేముంది...? ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఈ ఇద్దరూ తమతమ జట్లు బెంగళూరు, ముంబైలకు ఓపెనింగ్ చేసే సంగతి తెలిసిందే. అయితే, స్వతహాగా కోహ్లి ఓపెనర్ కాదు. రోహిత్ కూడా కెరీర్ తొలినాళ్లలో ఓపెనర్ కాదు. అయితే, నుంచి 2013 చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా ఇన్నింగ్స్ ఆరంభించడం మొదలుపెట్టి శిఖరాలకు చేరాడు. కోహ్లి నాలుగైదేళ్లుగా బెంగళూరుకు ఓపెనింగ్ చేస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ లో మాత్రం రెగ్యులర్ గా ఓపెనింగ్ కు దిగింది లేదు. ఒమన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) నమీబియా.. టి20 వరల్డ్ కప్ లో రికార్డు తొలిసారి..ఒకేసారి క్రీజులోకి టి20 ప్రపంచ కప్ సందర్భంగా మాత్రం ఓ అరుదైన కాంబినేషన్ కనిపించనుంది. కోహ్లి, రోహిత్ భారత ఇన్నింగ్స్ ను మొదలుపెట్టనున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఇదే జరిగితే.. మూడో నంబరులో 360 డిగ్రీ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ వస్తాడు. నంబర్ 4గా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్, నంబర్ 5-6లో ఆల్ రౌండర్లు శివమ్ దూబె, హార్దిక్ పాండ్యా దిగనున్నారు. స్పిన్ ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా/అక్షర్ పటేల్ లలో ఒకరిని ఎంచుకునే చాన్సుంది. కుల్దీప్ రెండో స్పిన్నర్. ముగ్గురు పేసర్లు బుమ్రా, అర్షదీప్, సిరాజ్ కాకుండా ఇద్దరితో బరిలో దిగాలనుకుంటే.. సిరాజ్ స్థానంలో చాహల్ ను ఆడించవచ్చు. జైశ్వాల్, శాంసంగ్ లేకుండా స్పెషలిస్ట్ ఓపెనర్ అయిన జైశ్వాల్, వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ లేకుండానే టీమిండియా బరిలో దిగేలా ఉంది. జైశ్వాల్ ఫామ్ లో లేనందున పక్కనపెట్టనున్నారు. శాంసన్ స్థానంలో పంత్ వైపే మొగ్గుచూపుతున్నారు. ఐర్లాండ్ డేంజరే.. ఐర్లాండ్ తో ఇప్పటివరకు ఏడు టి20ల్లో తలపడి అన్నిట్లోనూ గెలిచింది టీమిండియా. అయితే, క్రికెట్ బలమైన మూలాలున్న ఐరిష్ జట్టును తేలిగ్గా తీసుకోకూడదు. గతంలో ఇంగ్లండ్ వంటి జట్లకే షాకిచ్చిన రికార్డు దానిది. ముఖ్యంగా టి20ల్లో ఆల్ రౌండర్లతో నిండిన ఐర్లాండ్ తో జాగ్రత్తగా ఉండాల్సిందే. క్యాంఫర్, అడైర్, డెలానీ, డాక్రెల్, టెక్టార్, స్టిర్లింగ్.. వీరంతా తుది జట్టులో ఉండే ఆల్ రౌండర్లే. ఓపెనర్ స్టిర్లింగ్ మంచి బ్యాటర్. కెప్టెన్ బాల్ బిర్నీ ఇటీవల మంచి ఫామ్ లో ఉన్నాడు. టెక్టార్, టకర్, డాక్రెల్, డెలానీ, క్యాంఫర్, అడైర్.. బ్యాటింగ్ లో, జోష్ లిటిల్, యంగ్, అడైర్ బౌలింగ్ లో కీలకం.




## లక్ష్యసేన్, ప్రియాన్షు శుభారంభం

**జకార్తా:** ఇండోనేషియా ఓపెన్‌లో భారత షట్లర్లు శుభారంభం చేశారు. మంగళవారం జరిగిన సింగిల్స్ పోటీల్లో లక్ష్యసేన్, ప్రియాన్షు రాజవత్‌తోపాటు మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ-గాయత్రీ గోపీచంద్ జంట విజయం సాధించారు. లక్ష్యసేన్ 21-12, 21-17తో సునేయమా(జపాన్)పై, ప్రియాన్షు 21-17, 21-12తో భారత్‌కే చెందిన హెచ్ఎస్ ప్రణరుపై గెలిచి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లారు. మరో సింగిల్‌లో కిరణ్ జార్జి మూడుసెట్ల హోరాహోరీ పోరులో వెంగ్(చైనా) చేతిలో పోరాడి ఓడాడు. కిరణ్ జార్జి 21-11, 10-21, 20-22తో వెంగ్ చేతిలో ఓడాడు. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా-గాయత్రి జంట 21-15, 21-11తో చైనీస్ తైపీ జంట చేతిలో వరుససెట్లలో నెగ్గి రెండోరౌండ్‌కు చేరారు. ఇక మహిళల సింగిల్స్‌లో నేడు పివి సింధు చైనీస్ తైపీకి చెందిన వాంగ్-సూతో, ఆకర్షి కశ్యప్ థారులాండ్‌కు చెందిన ఇంటనాన్‌తో తొలిరౌండ్‌లో పోటీపడనున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- సినీ వాయిస్ CINEMA
- క్రైం వాయిస్
- హెల్త్ వాయిస్
- కిసాన్ వాయిస్
- విద్యా వాయిస్
- సక్సెస్ వాయిస్
- వనిత వాయిస్
- కిడ్స్ వాయిస్
- తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com